


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 127 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 3 మార్చి 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




# కాంగ్రెస్ అంటే భయం

- బీఆర్ఎస్, బీజేపీలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాయి
- సమస్యంతా కిషన్ రెడ్డితోనే.. సీఎం సంచలన ఆరోపణలు
- ఏదో ఒకటి చేయాలని మోదీ అనుకున్నా...
- కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు: రేవంత్ రెడ్డి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు
- ఆశీర్వదిస్తే మరో 20 ఏళ్లు సీఎంగా నేనే !
- కాంగ్రెస్ అధికారంలో ఉంటే తమ బతుకు బస్టాండే అని భాజపా, భారాస నేతల్లో భయం
- ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కేసీఆర్ కారణం
- ప్రజాపాలన-ప్రగతి బాట' సభలో సీఎం రేవంత్ రెడ్డి



**వనపర్తి**

ఆడబిడ్డలు ఆశీర్వదిస్తే మరో 15..20 ఏళ్లు సీఎంగా ఉంటానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాను సీఎంగా, కాంగ్రెస్ అధికారంలో ఉంటే .. తమ బతుకు బస్టాండ్ అవుతుందని భాజపా, భారాస నేతలు భయపడుతున్నారనీ పేర్కొన్నారు. వనపర్తి విద్యార్థిగా తెలంగాణకు వన్నెతెచ్చాడనే కీర్తి తీసుకొస్తా నని హామీ ఇచ్చారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవర ణలో ఆదివారం ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన-ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. గతంలో వనపర్తి రాజకీయాల్లో కక్షలు, ధన ప్రభావం ఉండేది కాదు. ఐదేళ్ల క్రితం ఇక్కడి నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు. కేసీఆర్ పదేళ్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మోదీ 12 ఏళ్లుగా ప్రధానిగా - మిగతా3లో



## 9,000 హార్స్‌పవర్ రైలు ఇంజిన్ సిద్ధం

- రైల్వే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిది
- దేశంలోని చాలామంది రైళ్లపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.
- తాజాగా భారతీయ రైల్వే అత్యంత శక్తివంతమైన ఇంజిన్‌ను రూపొందించింది
- ఈ ఇంజిన్ వచ్చే నెలలో ట్రాక్‌లపై పరుగులు తీయనున్నదని సమాచారం.

# సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా!

- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ
- బీఆర్ఎస్ హయంలో నూనె పంటలకు ప్రోత్సాహం కల్పిస్తే కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందుతుందన్నారు.
- తక్షణమే సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను తెరిచేలా ఆదేశాలు ఇవ్వండని
- సమయానికి రైతుబంధుతో పాటు సబ్సిడీలు అందజేసి నూనె గింజల పంటలను సాగు చేసేలా ప్రోత్సాహం కల్పించాము
- సాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాము
- నాటి ప్రణాళికా బద్ధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున నూనె పంటలు సాగు చేస్తున్నారు.



**హైదరాబాద్**

సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా..? అని ప్రశ్నిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఇంకెప్పుడు ప్రారంభిస్తారు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయంలో నూనె పంటలకు ప్రోత్సాహం కల్పిస్తే కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందుతుందన్నారు. ఎన్నికల కోడ్‌తో ముడిపెట్టకుండా.. తక్షణమే సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను తెరిచేలా ఆదేశాలు ఇవ్వండని సీఎంను హరీశ్‌రావు కోరారు. - మిగతా3లో



## ఇది ఒక విపత్తు

- అందరం సానుభూతి ప్రకటించాల్సిన సమయం: సీఎం రేవంత్ రెడ్డి
- ఎస్ఎల్బీసీ వద్ద ప్రమాదం... 8 మంది గల్లంతు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- టన్నెల్ ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



## రైతులకు శుభవార్త..

- రైతులకు శాశ్వత విద్యుత్ కనెక్షన్‌ను కేవలం రూ.5 మాత్రమే
- మధ్యప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఈ పథకాన్ని త్వరలో అమలు
- మధ్యప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం రైతులను ప్రోత్సహించడం. వారి జీవితాలను మెరుగుపరచడం
- విద్యుత్ సమస్యలు లేకుండా, సాగునీటి అవసరాలను తీర్చేందుకు సౌర (సోలార్) పంప్‌లను ఏర్పాటు

## కేసీఆర్ అంటే కాళేశ్వరం..

# కాంగ్రెస్ అంటే శనీశ్వరం

- ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు
- మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు
- కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మండు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు ముత్తడి దుంకింది.
- కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది




**రాజన్న సిరిసిల్ల**

కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవునిగుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు - మిగత3లో

# నిర్మానుష్యంగా మహాకుంభమేళ ప్రాంతం

లక్నో : ప్రయాగ్ రాజ్‌లో దాదాపు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళ యాత్రికులతో కిక్కిరిసిపోయింది. 144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే ఆ మహా కుంభమేళలో అమృత స్నానాన్ని చేసేందుకు దేశ విదేశాల నుంచి యాత్రికులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తారు. జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు సాగిన ఈ మహా కుంభమేళ.. జనసంద్రంగా మారింది. ఈ కుంభమేళ ఇటీవల ముగియడంతో.. ప్రయాగ్ రాజ్ పరిసర ప్రాంతాలన్నీ నిర్మానుష్యంగా మారాయి.



ఇక ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం ప్రాంతంతోపాటు పరిసర ప్రాంతాలను 15 రోజుల్లో శుభ్రం చేసేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. దీనిని ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభంచింది. అందులోభాగంగా యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన టెంట్లను తీసి వేస్తున్నారు. అలాగే సంగమం ఘాట్లు, రహదారులను శుభ్రం చేస్తున్నారు. ఇక యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక మౌలిక సదుపాయాలను సైతం తొలగిస్తున్నారు. అదీకాక.. 45 రోజుల పాటు యాత్రికులతో జనసంద్రంగా మారిన ఆ ప్రాంతం ప్రస్తుతం అతి కొద్ది మంది యాత్రికులతో ఉంది.





**ఆయన ఆధ్వర్యంలో..**

ఇక ఈ ప్రాంతంలో పరిశుభ్ర పరిచే కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి ఆకాంక్ష రానా పర్యవేక్షిస్తున్నారు. స్వచ్ఛతా మిత్రా, గంగా సేవా దుత్‌లో ఈ ప్రాంతాన్ని శుభ్రపరుస్తున్నారు. అలాగే ఈ ప్రాంతంలోని వ్యర్థాలను నైనీలోని నిర్వీర్యం చేసేందుకు బస్వార్ ప్లాంట్‌కు తరలిస్తున్నారు. మరోవైపు ఈ మహాకుంభమేళలో యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు.. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు 15 వేల పారిశుద్ధ్య పనివారితోపాటు 2 వేల గంగా సేవా దూత్‌లను ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

**గిన్నిస్ రికార్డులు..**

దీంతో మహాకుంభమేళ జరిగినన్ని రోజులు.. ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచారు. ఇక 45 రోజుల పాటు సాగిన ఈ మహాకుంభమేళలో రోజుకు 1.5 కోట్ల మంది భక్తులు ఈ సంగమంలో స్నానం చేశారు. ఇది మూడు గిన్నిస్ ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. అదే విధంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీతోపాటు ఆయన కేబినెట్ మంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు సైతం ఈ మహాకుంభమేళకు హాజరయ్యారు. విదేశీ ప్రముఖులు సైతం ప్రయాగ్ రాజ్ విచ్చేశారు.

**తప్పలేదు తొక్కిసలాట..**

జనవరి 29వ తేదీ మౌని అమావాస్య. ఈ రోజు మహాకుంభమేళలో తొక్కిసలాట జరిగింది. ఇందులో 30 మంది మరణించారు. మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. అలాగే ఈ మహాకుంభమేళలో పలుమార్లు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అందులో పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. ఇక యాత్రికుల రద్దీతో దాదాపు 300 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఏదీ ఏమైనా.. దాదాపు 144 ఏళ్లకు ఒక్కసారి మాత్రమే వచ్చే ఈ మహాకుంభమేళ.. రికార్డు సృష్టించింది.

# నడ్డా వారసుడి కోసం రంగం సిద్ధం




న్యూఢిల్లీ : వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారం సాధించి, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీకి నెక్స్ట్ బాస్ ఎవరనే ప్రశ్న ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. జేపీ నడ్డా తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారని ఆ పార్టీతో పాటు దేశ రాజకీయ వర్గాలన్నీ ఎదురుచూస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 15 లోపు బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. బీజేపీ అధ్యక్షుడి ఎన్నికకు, 50 శాతం రాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికలు తప్పనిసరి. దానికి ముందు, బూత్, మండల్, జిల్లా స్థాయిలకు ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం 36 రాష్ట్రాలలో 12 రాష్ట్రాలలో మాత్రమే ఎన్నికలు పూర్తయ్యాయి. కాబట్టి కనీసం ఆరు రాష్ట్రాలలో యూనిట్ చీఫ్‌ల ఎన్నికలు అవసరం.వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాంచ, గుజరాత్ రాష్ట్రాలలో బీజేపీ ఈ ప్రక్రియను వేగవంతం చేస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఎటువంటి మార్పు ఉండదు. అత్యున్నత పదవికి ప్రతిపాదిత పేర్లను సమర్పించాలని రాష్ట్ర ఇన్‌చార్జ్‌లను ఇప్పటికే పార్టీ అధిష్టానం కోరింది. ప్రస్తుతానికైతే ఏ ఒక్కరి పేరు కూడా బీజేపీ జాతీయ అధ్యక్షుడి రేసులో వినిపించడం లేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించబడాలంటే.. కచ్చితంగా ఆ వ్యక్తికి ఆర్‌ఎస్‌ఎస్ ఆమోదం ఉండాల్సిందే. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం గురించి తెలిసి, ఆ సిద్ధాంతాన్ని నమ్మి, పాటించే వ్యక్తికే బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి దక్కనుంది.2019లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జేపీ నడ్డా పార్టీ బాధ్యతలను స్వీకరించారు. జనవరి 2020లో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన కంటే ముందు ప్రస్తుత కేంద్ర హోంమంత్రి అమిత్ షా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన నుంచి నడ్డా ఆ బాధ్యతలు స్వీకరించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా నడ్డా పదవీకాలాన్ని జూన్ 2024 వరకు పొడిగించారు. ఆ తర్వాత ఆయన ప్రభుత్వంలోకి ప్రవేశించడంతో, పార్టీ ఆయన తర్వాత ఎన్నికయ్యే అభ్యర్థుల కోసం చూస్తోంది. కానీ ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. పార్టీలోని అగ్రనేతలు ఈ అంశంపై ఏకాభిప్రాయం సాధించాలని ఆశిస్తున్నారు. మరి చూడాలి ఎంతో పవర్ ఫుల్ పొజిషన్‌గా భావిస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారో. బీజేపీ జాతీయ అధ్యక్ష రేసులో పలువురి పేర్లు ఉన్నాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెకెటరీ సునీల్ బన్సల్, అగ్రనేతలు ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్, వినోద్ తావ్డే వంటి ప్రముఖులు ఉన్నారు. అయితే, అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎవరనేది నిర్ధారణ కాదు.

# మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌కు మాయావతి షాక్

లక్నో: ఉత్తరప్రదేశ్‌కు చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి ఆదివారం సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆమె రాజకీయ వారుసుడిగా భావిస్తున్న మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను మరోసారి అన్ని పార్టీ పదవుల నుంచి తొలగించారు. ఆకాష్ తండ్రి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్‌ను కొత్త జాతీయ సమన్వయకర్తలుగా నియమించారు. ఆదివారం లక్నోలో జరిగిన బీఎస్పీ సమావేశంలో ఈ మేరకు పార్టీలో భారీ మార్పులు చేశారు. కాగా, బీఎస్పీ సంస్థాగత బలాన్ని బలహీనపరిచే వర్గాలను సృష్టించడం ద్వారా పార్టీలో విభజనకు అశోక్ సిద్ధార్థ్ కారణమయ్యారని మాయావతి ఆరోపించారు. పార్టీకి లేదా ఉద్యమానికి హాని కలిగించడానికి తన పేరును దుర్వినియోగం చేస్తే వారిని వెంటనే తొలగిస్తానని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు ఈ సూత్రానికి అనుగుణంగా అశోక్ సిద్ధార్థ్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు మాయావతి



తెలిపారు. ఆయన ప్రభావం ఉన్న అల్లుడు ఆకాష్ ఆనంద్‌ను కూడా పార్టీ బాధ్యతలన్నింటి నుంచి తొలగించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని బహుజనుల పురోగతికి మాత్రమే కాకుండా దేశ పురోగతికి ఈ మార్పు అవసరమని అన్నారు. బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతి వేడుకల ప్రణాళికలను కూడా మాయావతి వెల్లడించారు.

## 9,000 హార్స్‌పవర్ రైలు ఇంజన్ సిద్ధం



న్యూఢిల్లీ: భారతీయ రైల్వే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని అంటారు. దేశంలోని చాలామంది రైళ్లపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అటు ప్రయాణికులను, ఇటు వస్తువులను తరలించేందుకు రైళ్లు రవాణా రంగంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. రైల్వేలు ఒకవైపు ఆధునికత దిశగా పరిగెడుతూ, మరోవైపు ప్రయాణికులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్నాయి. తాజాగా భారతీయ రైల్వే అత్యంత శక్తివంతమైన ఇంజిన్‌ను రూపొందించింది. ఈ ఇంజిన్ వచ్చే నెలలో ట్రాక్‌లపై పరుగులు తీయనున్నదని సమాచారం. ఈ అత్యంత శక్తివంతమైన ఇంజిన్‌ను గుజరాత్‌లోని దాహెూద్ ఫ్యాక్టరీలో తయారు చేశారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తాజాగా ఈ ఇంజిన్ తయారు చేసిన ఫ్యాక్టరీని సందర్శించారు. ఇక్కడ గూడ్స్ రైలు ఇంజన్లు తయారు చేస్తుంటారు. ప్రస్తుతం మొదటి అత్యంత శక్తివంతమైన ఇంజిన్ సిద్ధం అయ్యింది. ఈ రైల్వే కర్మాగారాన్ని 'మేక్ ఇన్ ఇండియా' ధ్యేయంలో భాగంగా ఏర్పాటు చేశారు. ఈ కర్మాగారానికి 2022లో ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. కేవలం మూడేళ్లలో ఈ కర్మాగారం దేశంలోనే అత్యంత శక్తివంతమైన రైలు ఇంజిన్‌ను నిర్మించి, ట్రాక్‌పైకి తీసుకువచ్చింది. భారతీయ రైల్వే ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లను 6000 హార్స్‌పవర్ నుండి 9000 హార్స్‌పవర్‌కు అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇంజనీరింగ్ కంపెనీ సీమెన్స్ గుజరాత్‌లోని దాహెూద్‌లో రూ.20,000 కోట్ల ఖరీదు చేసే 9,000 హార్స్ పవర్ కలిగిన 1,200 ఎలక్ట్రిక్ ఇంజిన్‌లను తయారు చేయనుంది. 9000 హార్స్‌పవర్ సామర్థ్యం కలిగిన ఈ ఇంజిన్ 4,500 టన్నుల సరుకును మోసుకెళ్లే గూడ్స్ రైలును అధిక వేగంతో నడుపుతుంది. ఒక సాధారణ ట్రక్కు 7 నుండి 10 టన్నుల వస్తువులను మాత్రమే తీసుకువెళుతుంది. ఈ నూతన ఇంజిన్లతో రైళ్ల వేగం గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల మేరకు పెరగనుంది.

## 'ప్రజలు యాచించే అలవాటును పెంచుకున్నారు'.. బీజేపీ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



భోపాల్: కేంద్ర మాజీ మంత్రి, మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి ప్రహ్లాద్ పటేల్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రజలు యాచించే అలవాటు పెంచుకున్నారని అన్నారు. ప్రజా సమస్యల వినతులను 'భిక్షాటన'గా ఆయన అభివర్ణించారు. శనివారం రాజ్‌గఢ్ జిల్లాలో వీరాంగన రాణి అవంతిబాయి లోధి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రహ్లాద్ పటేల్ పాల్గొన్నారు. పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రి అయిన ఆయన ఈ సందర్భంగా సభలో ప్రసంగించారు. 'ప్రభుత్వం నుంచి భిక్షాటన చేసే అలవాటును ప్రజలు పెంచుకున్నారు. నాయకులు వచ్చినప్పుడు పిటిషన్లతో నిండిన బుట్టను అందజేస్తారు. వారికి వేదికపై దండలు వేస్తారు. వారి చేతుల్లో లేఖలు ఉంచుతారు. ఇది మంచి అలవాటు కాదు. అడగడానికి బదులుగా, ఇచ్చే మనస్తత్వాన్ని పెంపొందించుకోండి. ఇది సంతోషకరమైన జీవితానికి దారితీస్తుంది. సంస్కారవంతమైన సమాజాన్ని నిర్మించడంలో సహాయపడుతుందని నేను మీకు హామీ ఇస్తున్నా' అని అన్నారు. కాగా, ప్రజలు ఉచితాలపై అధికంగా ఆధారపడటం సమాజాన్ని బలోపేతం చేయడానికి బదులుగా బలహీనపరుస్తుందని మంత్రి ప్రహ్లాద్ పటేల్ అన్నారు. 'ఈ యాచకుల సైన్యం సమాజాన్ని బలోపేతం చేయడం లేదు. అది బలహీనపరుస్తుంది. ఉచిత వస్తువుల పట్ల ఆకర్షణ ధైర్యవంతులైన మహిళల గౌరవానికి చిహ్నం కాదు. మనం వారి విలువలకు అనుగుణంగా జీవించినప్పుడు అమరవీరుడిని నిజంగా గౌరవిస్తారు' అని వ్యాఖ్యానించారు. మరోవైపు ఎప్పుడైనా భిక్షాటన చేసిన అమరవీరుడి పేరు చెప్పగలరా? అని ప్రహ్లాద్ పటేల్ అడిగారు. అలా అయితే తనకు చెప్పాలని అన్నారు. 'నర్మద పరిక్రమ యాత్రికుడిగా నేను భిక్ష అడుగుతా. కానీ నా కోసం ఎప్పుడూ అడగను. ప్రహ్లాద్ పటేల్‌కు ఏమీ ఇచ్చారని ఎవరూ చెప్పరు' అని అన్నారు. కాగా, బీజేపీ మంత్రి ప్రహ్లాద్ పటేల్ చేసిన ఈ వ్యాఖ్యలపై ఎంపీ కాంగ్రెస్ అధ్యక్షుడు జీతు పట్వారీ స్పందించారు. ఆయన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. 'బీజేపీ అహంకారం ఎంత స్థాయికి చేరిందంటే వారు ప్రజలను బిచ్చగాళ్ళు అని పిలుస్తున్నారు. ఎన్నికలకు ముందు తప్పుడు వాగ్దానాలు చేసి, వాటిని నెరవేర్చడానికి నిరాకరిస్తారు. ప్రజలు వాటిని గుర్తుచేసినప్పుడు సిగ్గు లేకుండా బిచ్చగాళ్ళు అని పిలుస్తారు. వారు గుర్తించుకోవాలి. త్వరలో ఈ బీజేపీ నాయకులు ఓట్లు అడుక్కోవడం కోసం వస్తారు' అని మండిపడ్డారు.

## రైతులకు శుభవార్త..



రైతులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతులకు శాశ్వత విద్యుత్ కనెక్షన్‌ను కేవలం రూ.5 మాత్రమే అందిస్తున్నట్లు ఆ రాష్ట్ర సీఎం మోహన్ యాదవ్ ప్రకటించారు. మధ్యప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఈ పథకాన్ని త్వరలో అమలు చేయనుంది. ఈ సందర్భంగా సీఎం మోహన్ యాదవ్ మాట్లాడుతూ... మధ్యప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం రైతులను ప్రోత్సహించడం. వారి జీవితాలను మెరుగుపరచడం. విద్యుత్ సమస్యలు లేకుండా, సాగునీటి అవసరాలను తీర్చేందుకు సౌర (సోలార్) పంప్‌లను ఏర్పాటు చేయబోతున్నాం. వచ్చే మూడు సంవత్సరాల్లో 30 లక్షల సోలార్ పంప్‌లను రైతులకు అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. రైతుల నుండి సౌర విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలు చేయబోతుంది. తద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశముంది. కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో సరైన రోడ్లు, విద్యుత్, మౌలిక సదుపాయాలు లేకుండా ఇబ్బంది పడ్డాం. కానీ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి పూర్తిగా మారిపోయింది' అని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ అంటే భయం

-మొదటిపేజీ తరువాయి

ఉన్నారు. తెలంగాణకు భాజపా, భారాస ఏం చేశాయి? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ జరిగిందా? లేదా? చెప్పాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నా. భారాస, భాజపా నాయకుల తప్పుడు ప్రచారాన్ని రైతులు తిప్పికొట్టాలి. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నా ఎక్కడైనా కోతలు విధించామా? రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామా? లేదా? మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నాం. 65 లక్షల మంది మహిళలు స్వయంసహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. సభ్యుల సంఖ్య కోటికి చేర్చాలని ప్రయత్ని స్తున్నాం. కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేయాలని కృషి చేస్తున్నాం. పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పండ బెట్టారని భారాస నేతలను అడుగుతున్నా. కృష్ణా జలాలను ఏపీ సర్కారు రాయలసీమకు కొల్లగొట్టుకు పోతుందంటే అందుకు కారణం కేసీఆర్. 811 టీఎంసీల్లో 511 టీఎంసీలు ఆంధ్రాకు తీసుకెళ్లండని కేసీఆర్ సంతకం పెట్టారు. ఆ సంతకమే ఇవాళ తెలంగాణ రైతాంగానికి శాపంగా మారింది. ఎస్ఎల్బీసీ పాపాల భైరవుడు కేసీఆర్ కాదా? పదేళ్లు భారాస పాలనలో ఎస్ఎల్బీసీ పనులు

ఆగిపోవడం వల్లే కుప్పకూలింది. టన్నెల్‌లో 8మంది ప్రాణాలు పోవడానికి కారణం కేసీఆర్. కేసీఆర్‌ను నమ్మినందుకే పాలమూరు పడావు పడింది. అప్పుడే నన్ను దిగు..దిగు అని కేటీఆర్, హరీశ్‌రావు, కవిత అంటున్నారు. పాలమూరు రైతు బిడ్డ సీఎం అయితే చూసి ఓర్వలేరా? కేసీఆర్.. మీరు ఏలడానికి పుడితే.. మేం బిచ్చమెత్తుకు నేందుకు పుట్టామా? పాలమూరు ప్రజలకు తెలివితేటలు లేవా? మీ మాదిరిగా మేం చదువుకోలేదా? మామునూరు ఎయిర్ పోర్టు ప్రధాని మోదీ ఇచ్చారు.. నేనే తెచ్చానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెబుతు న్నారు. అదే నిజమైతే.. మెట్రో రాలేదు, ఆపింది మోదీనే కదా? మూసీ ప్రక్షాళనకు నిధులు రాలేదు.. ఆపింది మోదీనే కదా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

బీఆర్ఎస్, బీజేపీలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాయి

సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి పార్టీలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నాయంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్ఎల్బీసీలో 8 మంది ప్రాణాలు పోవడానికి కేసీఆరే కారణం అని అన్నారు. పదేళ్లు పాలమూరు వలసల గురించి కేసీఆర్ ఆలోచించారా అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదని సీఎం నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. పాలమూరు ద్రోహి కేసీఆర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఇదే సమయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. తెలంగాణలో ప్రధాని మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణలో ఇచ్చింది రెండు ఉద్యోగాలేనని.. ఒకటి కిషన్ రెడ్డిది.. రెండోది బండి సంజయ్‌కి అని సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏడాది కాకుండానే తమను దిగిపోమ్మంటున్నారని.. పాలమూరు బిడ్డ సీఎం అయితే ఓర్వలేకపోతున్నారంటూ విమర్శలు గుప్పించారు.

వనపర్తిలో నేడు ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ తెలంగాణకు ఏదో ఒకటి చేయాలని కోరుకుంటున్నా, కిషన్ రెడ్డి సైంధవుడిలా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణలో అధికార పీఠం నుంచి తన రహస్య మిత్రుడు దిగిపోయాడని కిషన్ రెడ్డి బాధపడుతున్నారని విమర్శించారు. వరంగల్ ఎయిర్ పోర్టు ఇచ్చింది ప్రధాని మోదీ... కానీ ఎయిర్ పోర్టును తానే తెచ్చానని కిషన్ రెడ్డి చెప్పుకుంటున్నాడని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

"మరి మెట్రో రాలేదు, మూసీ ప్రక్షాళనకు నిధులు రాలేదు... వీటిని ఆపింది ఎవరు? ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం తన వల్లే మంజూరు అయిందని కిషన్ రెడ్డి చెప్పుకుంటున్నారు... మరి దక్షిణభాగం ఎవరి వల్ల ఆగిపోయింది? పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 60 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా... పదేళ్ల నుంచి పెండింగ్ లో ఉంది... దీన్ని ఆపింది ఎవరు? ఏదైనా ప్రాజెక్టు వస్తేనేమో తన ఖాతాలో వేసుకుంటారు... రాకపోతే రేవంత్ రెడ్డి వైఫల్యం అంటారు. తన కంటే చిన్నోడు సీఎం అయ్యాడని కిషన్ రెడ్డికి కడుపుమంట" అంటూ రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు.

వరంగల్ ఎయిర్‌పోర్టును తాతమే తెచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని.. ప్రాజెక్టు వస్తే మోదీ ఖాతాలోకి.. రాకపోతే రేవంత్ రెడ్డి ఖాతాలోనా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సికింద్రాబాద్‌లో వరద బాధితులకు కిషన్ రెడ్డి ఏం చేశారని సీఎం నిలదీశారు. తన కంటే చిన్నోడు రాష్ట్రానికి సీఎం కావడం కడుపు మంటగా ఉందా.. అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి తన కాళ్లలో కట్టెలు పెట్టే పని చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో మెట్రో, ఆర్ఆర్ఆర్ విస్తరణను అడ్డుకున్నది కిషన్ రేడ్డే అని మరోసారి ఆరోపించారు సీఎం. ఎంపీలందరితో కలిసి ప్రధాని మోదీ వద్దకు వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

'కిషన్ రెడ్డి.. మీ దగ్గర మోదీ, ఈడీ, సీబీఐ ఉండొచ్చు. ఎంతకాలం దర్యాప్తు సంస్థల పేరుతో బెదిరింపులకు పాల్పడుతారు. మేం భయపడం.' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానే కిషన్ రెడ్డి ఇంటికి వెళ్లానని.. రాష్ట్రానికి ఇవి కావాలని అడిగినట్లు సీఎం చెప్పారు. కిషన్ రెడ్డికి మూసి పరివాహక ప్రాంత ప్రజలు ఓటు వేయలేదా అని సీఎం ప్రశ్నించారు. 'పాపం ప్రధాని మోదీకి మనకు ఏదో ఒకటి చేయాలనే ఆలోచనలోనే ఉన్నారు. ప్రధాని మోదీకి చేయాలని ఉన్నా.. కిషన్ రెడ్డి సైంధవుడిలా అడ్డు పడుతున్నారు.' అంటూ కేంద్ర మంత్రిపై సీఎం తీవ్ర ఆరోపణలు చేశారు. కిషన్ రెడ్డి తన రహస్య మిత్రుడు కేసీఆర్ దిగిపోయాడనే బాధలో ఉన్నాడని.. తెలంగాణకు సమస్య మోదీతో కాదని.. కిషన్ రెడ్డితోనే అంటూ తీవ్ర వ్యాఖ్యలు

## ఇది ఒక విపత్తు...



ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలను పరిశీలించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇది ఒక విపత్తు... అందరం కలిసి సానుభూతి ప్రకటించాల్సిన సమయం అని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో చిక్కుకుపోయిన 8 మంది కుటుంబాలను ఆదుకుంటామని ప్రకటించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులను హెలికాప్టర్ లో హుటాహుటీన అక్కడికి పంపానని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రతి నిమిషం సమీక్షిస్తూనే ఉన్నానని, ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని తెలిపారు. సహాయక చర్యల్లో 11 కేంద్ర, రాష్ట్ర సంస్థలు పాలుపంచుకుంటున్నాయని వివరించారు. కాగా, గతంలో దేవాదుల వద్ద ప్రమాదం జరిగితే తొమ్మిదేళ్లయినా ఆ ఐదుగురి మృతదేహాలు లభ్యం కాలేదని రేవంత్ రెడ్డి వివరించారు. "ఎస్ఎల్బీసీ వద్ద ప్రమాదం జరిగితే ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు రాలేదని ప్రశ్నిస్తున్నారు. మరి హరీశ్ రావు దుబాయ్ వెళ్లి రెండ్రోజులు ఎంజాయ్ చేయలేదా? హరీశ్ రావు ప్రయాణ వివరాలు తీయండి... దుబాయ్ వెళ్లాడో, లేదో తెలుస్తుంది" అని అన్నారు.

### ఇప్పటికీ తెలియరాని ఆచూకీ

నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ 14వ కిలోమీటరు వద్ద జరిగిన ప్రమాదంలో 8 మంది చిక్కుకుపోగా, నేటికి 9వ రోజు కూడా వారి ఆచూకీ తెలియరాలేదు. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి సంఘటన స్థలానికి వచ్చారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ లోకి వెళ్లి సహాయక చర్యలు కొనసాగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం టన్నెల్ వద్ద అధికారులతో సమావేశం అయ్యారు. సహాయక చర్యలపై సమీక్ష చేపట్టారు. గత 9 రోజులుగా సహాయక చర్యలు జరుగుతున్న తీరును అధికారులు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మృతదేహాలు బయటికి తీసుకువచ్చే వరకు పనులు ఆపొద్దని సూచించారు. రెస్క్యూ టీమ్ లకు అధికారులు అన్ని విధాలుగా సహకరించాలని నిర్దేశించారు. కాగా, ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ అధికారులు కూడా ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## ట్రయాంగిల్ ఫైట్ లో గెలుపు మీదే

**హైదరాబాద్ :** కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో గెలుపు ఎవరిది అనే చర్చ ప్రస్తుతం ఈ నాలుగు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ చూసినా, ఇద్దరూ అంతకన్నా ఎక్కువ మంది కలిసినా చోటా ఈ టాపిక్ రావడం లేదంటే ఆశ్చర్యమే. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రుల నమోదు ప్రారంభం నుండి ఇప్పటి వరకు అన్నీ వర్గాల్లో ఈ ఎన్నిక చాలా ముఖ్యమైన అంశం గా నిలిచింది. ఒకవైపు నమోదు చేసుకుంటూ మరోవైపు పార్టీ టికెట్ కోసం ప్రయత్నం చేసుకుంటూ ఒకరు ముందుకు సాగుతుంటే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు చేతులు కట్టుకొని, వచ్చిన తరువాత పార్టీ టికెట్ ప్రయత్నంలో కొంత మంది దృష్టి సారించటం వల్ల సమయానికి ప్రచారం చేయలేక వెనుకబడిపోయారు. ఈ విషయం లో నమోదు ప్రక్రియ, పరిచయ సభలు, ఆత్మీయ సమ్మేళనాలతో పధి అడుగులు ముందున్న ఆల్ఫోర్స్ నరేందర రెడ్డికి ప్రభుత్వంలో ఉన్న పార్టీ టికెట్ ఇవ్వడంతో ఆయన బలం పదింతలయ్యింది. ఆ పార్టీ టికెట్ ఆశించి, బంగపడ్డ మరో అభ్యర్థి కొత్తదారులు వెతుకుతూ, చివరికు బి.ఎస్.పి మద్దతుతో పోటీలో నిలిచాడు.మరోవైపు బి.జె.పి. ఎలాగైనా ఎంఎల్‌సి స్తానాన్ని కైవసం చేసుకోవాలనే ప్రయత్నంలో పోటీలో గట్టిగా నిలిచింధి. బీఆర్ఎస్. పార్తీ మాత్రమే పోటీలో అభ్యర్తులను పెట్టలేదు. ఆ పార్టీ టికెట్ కోసం ప్రయత్నం చేసిన వాళ్ళు పార్టీ టిక్కెట్ రాకపోవడమే వేరే పార్టీ నుంచీ పోటి చేయాల్సిన పరిస్తితి ఏర్పడింది. దీంతో టి.ఆర్.ఎస్. క్యాడర్ ఈ ఎన్నికల్లో ఎవరివైపు ప్రచారం చేయాలో తేల్చుకోలేక అగమ్య గోచారంలో పడ్డారు. కకావికలమైన పార్తీ క్యాడర్ అధిష్టానం నిర్ణయంపై అసంతృప్తికి లోనయ్యరు. ఒకవైపు ఎన్నికల యుద్దం జరుగుతుండగా చేతులు కట్టుకొని ఇంట్లో కూర్చోవాల్సి వచ్చింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అన్నీ అనుకూలంగా మారాయి. బలమైనా అభ్యర్తీగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ అభ్యర్థిని ఈవిధంగా ఎదురుకోవాలో తెలియక సోషల్ మీడియాను వేదికగా చేసుకొని వ్యతిరేకతను కలుగచేసేందుకు చెసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు ఎవరికి వారే క్యాడర్‌లో ఉత్సాహం నింపుతూ ముందుకు సాగడం, వ్యుహాత్మకంగా ప్రత్యర్థుల ను ఎదుర్కోవడంలో వేసిన పాచిక లాతో పూర్థిగా విజయ సూచిక ఒకవైపు తూగింది. దీనికీ తోడు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావదంతో పార్టీలో జోష్ పెంచింది.

# కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే దేవునిగుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేసేవారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మండు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు ముత్తడి దుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరించారు. కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతులను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధును కూడా వేయడం లేదు. ఈ




ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు నీళ్లు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి.. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఒక్క టీఎంసీ నీళ్లను మల్కపేట రిజర్వాయర్‌కు వదిలిపెట్టాలని కోరుతున్నాము. తాగునీటి అవసరాలకు మూడు టీఎంసీలు మాత్రమే కావాలి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు. ఇంకా 13 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరులో ఉంటాయి. రైతులకు నీళ్లు విడుదల చేయకపోతే అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం. రైతులు గుండె ధైర్యంతో ఉండి వ్యవసాయాన్ని కొనసాగించాలని కేటీఆర్ సూచించారు.

# సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా..!

-మొదటిపేజీ తరువాయి

హరీశ్‌రావు లేఖ సారాంశం..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి రైతులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడం జరిగింది. సమయానికి రైతుబంధుతో పాటు సబ్సిడీలు అందజేసి నూనె గింజల పంటలను సాగు చేసేలా ప్రోత్సాహం కల్పించాము. సాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాము. నాటి ప్రణాళికా బద్ధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున నూనె పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పొద్దుతిరుగుడు(సన్ ఫ్లవర్) పంట కోతకు వచ్చింది. సన్ ఫ్లవర్ గింజలను విక్రయించడానికి ఇప్పటిదాకా రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉంది. దీనివల్ల రైతులు రూ. 5,500 నుండి రూ. 6000 వరకు దళారులకు క్వింటాల్ చొప్పున విక్రయిస్తున్న పరిస్థితి దాపురించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాఫెడ్ ద్వారా సన్ ఫ్లవర్ నూనె గింజలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేశాము. ఈసారి కూడా రూ. 7280 మద్దతు ధరను నాఫెడ్ ప్రకటించింది. కానీ ఇప్పటిదాకా కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దళారులకు విక్రయించడం వల్ల క్వింటాల్‌కు రూ. 1000 నుండి రూ. 2000 వరకు నష్టాన్ని చవిచూడాల్సిన దుస్థితి రైతులకు కలిగింది. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన నేను డిమాండ్ చేస్తున్నాను. మీ అలసత్వం కారణంగా తెలంగాణ వ్యవసాయం తిరోగమన దిశలో పయనిస్తున్నది. నూనె పంటలు వేయాలంటేనే రైతులు ఆందోళన చెందే పరిస్థితులను మీరు కల్పిస్తున్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరవండి.. క్షేత్రస్థాయిలో సన్‌ఫ్లవర్ గింజలు పండించిన రైతుల కష్టాలను తొంగి చూడండి. రేపటి నుండే రాష్ట్రమంతటా సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా ఆదేశించండి. ఎన్నికల కోడ్‌తో రైతుల కష్టాలకు ముడి పెట్టకుండా ఒక ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.




### నిజాయితీ ఉంటే ఎస్ఎల్బీసీ ప్రమాదంపై విచారణ జరిపించు.. సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాలు

లమీ రాజకీయ ప్రయోజనాల కోసం సాంకేతికపరమైన విషయాలు నిర్లక్ష్యం చేసి ఆదరబాదరగా ఎస్ఎల్బీసీ పనులు పరిగెత్తించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కార్మికులు వద్దని వారిస్తున్నా వినకుండా వారిని మృత్యు కుహరంలోకి నెట్టారు. వారి ప్రాణాలు బలితీసుకొని ఇప్పుడు కుహనా ఏడ్పులు ఏడుస్తున్నారని మండిపడ్డారు. నీకు నిజాయితీ ఉంటే ఎస్ఎల్బీసీ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించు! దోషులు ఎవరో తేల్చు అని హరీశ్‌రావు సవాలు విసిరారు. పచ్చి అబద్ధాలు, పిచ్చి సెంటిమెంట్లు నోటికి వచ్చినట్టు కారు పూతలు బంద్ చెయ్ అని మండిపడ్డారు. ఒర్రితే పనులు కావు ఒళ్ళు వంచి పని చేస్తే పనులవుతాయని స్పష్టం చేశారు. 15 నెలలు అయినా నీకు జ్ఞానోదయం కాకపోవడం తెలంగాణ దౌర్భాగ్యం అని హరీశ్‌రావు విమర్శించారు. అసలు వాస్తవాలు మీకు తెలియక కాదు, అతి తెలివితో జనాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం నీది అని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం 3900 కోట్లు ఖర్చు చేసి ఎస్ ఎల్ బీ సీ సొరంగం 11.48 కిలోమీటర్లు తవ్విన విషయాన్ని ఎందుకు దాచిపెడుతున్నారని ప్రశ్నించారు. నిధులు ఖర్చు చేయకుండానే 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు అయ్యాయా? మీ హయాంలో డిండి ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదనేది అది అసలు నిజమని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టుల పనులు ఆగలేదు కనుకే రేవంత్ రెడ్డి అపుడు ఏం మాట్లాడలేదని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ అంటే పచ్చని పంటలు, రేవంత్ రెడ్డి అంటే పచ్చి అబద్దాలు అని ప్రజలకు స్పష్టంగా అర్థమైందని తెలిపారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రితో మర్యాదపూర్వక సంబంధాలను నిర్వహించామన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి తరపున సూట్ కేసులు మోయలేదని.. ప్రజాభవన్‌లో కూర్చోబెట్టి పాదసేవ చేయలేదని.. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టలేదని తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యథేచ్ఛగా రోజుకు 10వేల క్యూసెక్కులు తరలించుకుపోతున్నడని హరీశ్‌రావు తెలిపారు. ఇదేందని మేం ప్రశ్నిస్తే అడ్డుకోవాల్సింది పోయి, మా మీద రంకెలు వేస్తున్నారని మండిపడ్డారు. నీకు చాతనైతే కృష్ణా నీటి విషయంలో చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. బీజేపీతో పగలు కుస్తీ రాత్రి దోస్తీ అని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటనను సందర్శించడానికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను ఎందుకు ఆపారని ప్రశ్నించారు. బీజేపీకి ఎందుకు స్వాగతం పలికారని అడిగారు. ఇప్పటివరకు ప్రమాదంపై బీజేపీ పల్లెత్తు మాట మాట్లాడలేదని అన్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఎన్డీయే స్పందించదని.. చిన్నారెడ్డి చేసిన ఆరోపణలపై సీబీఐ, ఈడీ, ఐటీ విచారించవని హరీశ్‌రావు విమర్శించారు. ఒకరు కొట్టినట్టు,

సంపాదకీయం

# చట్టసభలకూ పరిమితులు!

నిబద్ధత, సచ్ఛీలత, నిబంధనలపట్ల సంపూర్ణ అవగాహన కలిగినవారి సారథ్యంలో చట్టసభలుంటే అలాంటిచోట ఆరోగ్యవంతమైన చర్చలు జరుగుతాయి. ప్రజాస్వామ్యానికి ఆ సభ తలమానికమవు తుంది. కానీ అధికార పక్షానికి వంతపాడేవారు, వారి ఇష్టారాజ్యానికి పక్కతాళం వేసేవారు అధ్యక్ష స్థానాల్లో కూర్చుంటున్నారు. తాము ఎవరికీ జవాబుదారీ కాదన్నట్టు ప్రవర్తిస్తున్నారు. అలాంటి బాపతు నేతలకు ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు. తనను బిహార్ శాసనమండలి నుంచి బహిష్కరించటాన్ని సవాలుచేస్తూ ఆర్జేడీ సభ్యుడు సునీల్ కుమార్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అంగీకరిస్తూ ఆయన్ను తక్షణం సభలోకి అనుమతించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సభ్యుల అనుచిత ప్రవర్తనకు తగిన శిక్ష ఉండాలితప్ప మితిమీరకూడదని తేల్చిచెప్పింది. నిరుడు మార్చిలో గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలోనూ, ఆ తర్వాత ఆ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంలోనూ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై సునీల్ కుమార్ సింగ్ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారన్నది అభియోగం. పాము కుబుసం విడిచినట్టు తరచు రాజకీయ అభిప్రాయాలు మార్చుకోవటం నితీశ్‌కు అలవాటని, ఇప్పటికి తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రి అయినా ఎమ్మెల్యేగా ప్రజలనుంచి ఎన్నిక కాలేదని సునీల్‌కుమార్ సింగ్ విమర్శించారు. అధికారమే పరమావధిగా ఒకసారి యూపీఏ, మరోసారి ఎన్డీయే కూటములతో చెలిమి చేయటాన్ని ఎద్దేవా చేస్తూ ఆయన్ను 'పాల్టూరామ్' అని హేళన చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి నివేదించారు. సునీల్ తప్పు చేశారని ఎథిక్స్ కమిటీ నిర్ధారించి సభా బహిష్కారానికి సిఫార్సుచేసింది. శాసనమండలి దీన్ని ఆమోదించి ఆయన్ను బహిష్కరిస్తూ తీర్మానించింది. మన రాజ్యాంగం కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థల మధ్య అధికారాల విభజన చేసింది. చట్టసభలకు ప్రత్యేక హక్కులుంటాయని, వాటి కార్యకలాపాల్లో లేదా నిర్ణయాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోరాదని సభాధ్యక్షులు భావిస్తుంటారు. ముఖ్యంగా ఫిరాయింపులపై వచ్చే ఫిర్యాదుల్ని ఎటూ తేల్చకుండా వదిలేస్తూ తమను ప్రశ్నించరాదంటున్నారు. చిన్న చిన్న కారణాలకు కూడా విపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయటం, బహిష్కరణ వేటు వేయటం వంటివి రివాజయ్యాయి. కేవలం పాలకపక్ష ప్రయోజనాలను నెరవేర్చటం కోసమే స్పీకర్లు ఇలా ఇష్టాను సారం ప్రవర్తిస్తున్నారు. నిజమే... రాజ్యాంగంలోని 212(1) అధికరణ ప్రకారం చట్టసభల కార్యకలా పాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణతో ఆ కార్యకలాపాల చెల్లుబాటును న్యాయ స్థానాల్లో సవాలు చేయటానికి వీల్లేదు. నిర్వహణ సంబంధమైన అంశాల్లో న్యాయస్థానాల జోక్యంనుంచి చట్టసభలకు ఇది రక్షణనిస్తుంది. అయితే ఆ కార్యకలాపాల్లో భాగంగా తీసుకునే నిర్ణయాల్లో రాజ్యాంగ విరుద్ధత కనబడినప్పుడు వాటిని సమీక్షించే అధికారం న్యాయస్థానాలకు ఉంటుందన్నది నిపుణుల వాదన. తాజా కేసులో జరిగింది ఇదే. సునీల్ కుమార్ సింగ్ పిటిషన్‌కు అసలు విచార ణార్హత లేదని, 212(1) అధికరణ న్యాయవ్యవస్థ జోక్యాన్నుంచి తమకు రక్షణనిస్తున్నదని శాసన మండలి తరఫు న్యాయవాది వాదించారు. సర్వోన్నత న్యాయస్థానం దీన్ని అంగీకరించలేదు. చట్ట సభల కార్యకలాపాలు వేరు, అందులో తీసుకునే నిర్ణయాలు వేరు అని స్పష్టం చేసింది. చట్టసభల నిర్ణయాలు వ్యక్తుల ప్రాథమిక హక్కుల్ని ప్రభావితం చేసినప్పుడు వాటిని సమీక్షించే అధికారం న్యాయస్థానాలకు ఉంటుందని తెలిపింది. అంతేకాదు... సునీల్‌కుమార్ సింగ్‌ను బహిష్కరిస్తూ తీసు కున్న ఎథిక్స్ కమిటీ నిర్ణయం పాలనాపరమైన చర్యే తప్ప శాసనవ్యవస్థ కార్యకలాపంగా పరిగణించలేమని తేల్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కూడిన చట్టసభ నియంత పోకడలు పోకూడదు. మెజారిటీ ఉందన్న సాకుతో విపక్ష సభ్యుల గొంతు నొక్కడానికీ, వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించటానికీ ప్రయత్నించకూడదు. ఆ పరిస్థితులు తలెత్తితే న్యాయస్థానాలుమౌనంగా ఊరుకోబోవని తాజా తీర్పు తేటతెల్లం చేసింది. చట్టసభ కార్యకలాపాలు సాఫీగా సాగటానికి అనువైన నిబంధనలు రూపొందించుకొనేందుకు రాజ్యాంగంలోని 208వ అధికరణ అధికారమిస్తోంది. సభ క్రమశిక్షణగా నడవటానికి ఎలాంటి నిబంధనలుండాలో, వాటిని ఉల్లంఘించినప్పుడు ఏయే చర్యలు తీసుకోవాలో ఈ నిబంధనలు నిర్దే శిస్తాయి. అయితే నిబంధనల అమలు పర్యవేక్షణకు ఏర్పడిన కమిటీలు తీసుకునే నిర్ణయాలు పాలనాసంబంధ పరిధిలోకి వస్తాయని గుర్తించటం తప్పనిసరని తాజా తీర్పు చెబుతోంది. ఆ నిర్ణయాలకు మెజారిటీ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో దీనికి సంబంధం లేదు. ఒక చర్యకు ప్రతిగా తీసుకునే ఏ నిర్ణయమైనా హేతుబద్ధతకూ, తార్కికతకూ లోబడివుండటం అవసరం. పిచ్చు కపై బ్రహ్మాస్త్రం తరహాలో అధికారం ఉంది కదా అని ఏమైనా చేస్తామంటే ప్రజాస్వామ్యంలో చెల్లదు. చట్టసభలు ఇష్టానుసారం వ్యవహరించే రోజులు పోయాయి. సభానిర్వహణ సవ్యంగా జర గటం, క్రమశిక్షణ కట్టుతప్పకుండా చూడటం అవసరమే. కానీ అందుకోసం అమలుచేసే చర్యలు అతిగా ఉండకూడదు. సభ్యులు పరిధి మీరారని భావించినప్పుడు అభిశంసించడం, మందలించడం, నిర్దిష్ట కాలానికి సభనుంచి సస్పెండ్ చేయడంవంటి అవకాశాలున్నాయి. కానీ విచక్షణ మరిచి నేరుగా బహిష్కరణ వేటు వేయటం అతిగా వ్యవహరించటమే అవుతుంది. ఎథిక్స్ కమిటీల నిర్ణ యాలు పాలనానిర్వహణ కిందికే వస్తాయని, వాటిపై న్యాయసమీక్ష తప్పదని సుప్రీంకోర్టు నిర్ణయించటం హర్షించదగ్గది. నియంతృత్వ పోకడలు పోయే పాలకపక్షాలకు ఈ తీర్పు చెంపపెట్టు.

# సమాంతర ప్రత్యామ్నాయమే గెలుపు దారి!

భూస్వామ్యం, పెట్టుబడిదారీ వ్యవస్థలు కలగలసి అధికారం పాలుపంచుకుంటున్న వర్గ సమాజంలో సంపన్న వర్గాల సాహిత్య భాషా సంస్కృతులు ప్రధాన స్రవంతిగా అమలవుతా యి. ప్రజల సాహిత్యం, కళలు ప్రత్యామ్నాయ లేదా సమాంతర పాయగా పిలువబడతాయి. దీనినే 'సమాంతర ప్రత్యామ్నాయం' అందాం. ఆధునిక కాలంలో సినిమా, నాటకం, నవల, వచన కవిత, ఫోటోగ్రఫీ, చిత్రకళ ప్రధాన స్రవంతిగా ప్రచారం పొందుతున్నాయి. సినిమాల్లో ఉన్నత శిష్ట చరిత్రలో భాగంగా పౌరాణికాన్ని ఇతివృత్తంగా గ్రహిస్తారు. ప్రత్యామ్నాయ రంగం నుండి కొన్ని పాటలను, కొందరు ప్రజావీరుల చరిత్రలను కేవలం లాభాల కోసం మాత్రమే తీసుకుంటారు. ప్రత్యామ్నాయ రంగంలో వినపడే, కనపడే భాష సినిమాల్లో విలన్లకు, జోకర్లకు మాత్రమే వాడబడుతుంది. ప్రాచీన కాలంలో వివిధ పోరాటాలలో అమరులైన ప్రజావీరుల చరిత్ర అనామకం అయిపోతుంది. ఆ ప్రజావీరులపై ప్రజలు పాడుకునే సాహిత్యం గిరిజనమై, జానపదమై అంటరాకుండా మూలల్లోకి తోసివేయబడుతుంది. ఈ దేశంలో వేలాది కులాలు, వారి దైవాలు, దేవతలు, కొలుపుల వంటివి అవమానింపబడతాయి. ఈ ధోరణిని ఆధునిక/ ప్రగతిశీల వ్యక్తులు, వేదికలు సైతం నిరాఘటంగా కొనసాగిస్తాయి. కొన్ని వేదికలు తమకు అర్థమైన, తమ పాత్ర ఉన్న రచనలకు, తమ వారిగా ముద్ర వేసుకున్న రచయితలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తాయి. ఈ కారణం చేతనే ఈ రచనలు ప్రధాన స్రవంతిలోకి వచ్చి నిలుస్తాయి తప్ప వాటి రచనా శక్తిని బట్టి కాదు. ఈ నేపథ్యంలో ఆయా కుల వర్గాల నుండి వచ్చిన చాలామంది రచయితలు తమ గురించి తాము, తమ వర్గాల గురించి తాము అనివార్యంగా రాసుకున్నారు. ఈ సజీవ ఇతివృత్తాలు తెలుగు సాహిత్యానికి పెట్టని సొమ్ములయ్యాయి. ఆధునిక సాహిత్యాన్ని సుసంపన్నం చేశాయి. ఈ సాహిత్యం లేకపోతే, ఈ రచయితలు రాయకపోతే తెలుగు సాహిత్యం పక్షవాతంతో చచ్చుపడిన శరీరంలా ఉండేది. వివిధ భాషలలోకి తర్జుమా చేయవలసిన గొప్ప రచనలు ప్రత్యామ్నాయ సాహిత్యంలో అనేకం వున్నాయి. ఈ సాహిత్యానికి కౌంటర్‌గా శిష్ట రచయితలు భావోద్వేగ ఆరాటాలను, జ్ఞాపకాలను గ్లామరైజ్ చేస్తూ తాము ఇలాగే రాస్తున్నామనే భ్రమల్లో ఉన్నారు. కాని వాస్తవికంగా, చీమునెత్తురోడే ప్రత్యామ్నాయ సాహిత్యంతో అవి పోటీపడవు. ప్రత్యామ్నాయ రంగాన్ని ప్రజలు ప్రేమిస్తారు. కాని ప్రధాన స్రవంతి నిరాకరిస్తుంది. ఇంతవరకు గుర్తింపబడని మనుషులు, సమూహాలు, బృందాలు... అనేక సామాజిక కోణాలు వాస్తవికతలు ఒక్కొక్కటి వెలుగులోకి రావాల్సిందే.





సామాజిక సాంస్కృతిక పోరాటాలు, వాటి శక్తి యుక్తులు మట్టి చేతుల్లో దివిటీల్కె వెలగాల్సిందే. ఆ గాయాల హస్తాలు సమస్త రంగాలలో మార్పు కోసం ఎజెండా లిఖించాల్సిందే. అనాదిగా కొనసాగుతున్న ఈ ప్రక్రియ మరింత అర్థవంతంగా కొనసాగాల్సి ఉంది. వర్తమాన ప్రజల చరిత్రలను గుర్తించని, పఠించని యాంత్రిక నినాదప్రాయ వర్ణింపులు దండగ. వీరికన్నా శ్రమ బతుకుల్ని సాహిత్య సెర్ప్‌కెట్లుగా మార్చేవారే అవసరం. వీళ్ళు గతం నుండి నేర్చుకుంటారు. వర్తమానంలో చెమట చుక్కల్నీ, గాయాల సలుపుల్నీ గుర్తిస్తారు. ఏ మార్పులేని గత కీర్తనల వల్ల సాధించేది తక్కువ. ఈ పరిస్థితి మారాలి. ప్రత్యామ్నాయ ఆలోచనలు వికసించాలి. అనేక పూలు పూయాలి, భావజీవ వైవిధ్యత పెరగాలి. బ్యాండుమేళం నొక్కులు యాంత్రిక శబ్దాన్నే పాడతాయి. వెయ్యేళ్ల సాహిత్యంలో అధిక శాతం అలాంటిదే. ప్రత్యామ్నాయ సాహిత్య ధార బహుళత్వానికి, భిన్నత్వానికి, కొత్తచూపుకి, కూర్పుకి, ఖాళీల పూరింపుకి, కొత్త రచనా రీతికి, వ్యక్తీకరణల కి బాటలు వేస్తుంది. ఇక్కడ సాధారణ ప్రజలలోంచి వచ్చినవారు రచయితలు, కవులు, గాయకులు అవుతారు. వీరి నాయకత్వంలో కొత్త సాహిత్యభాష ఊపందుకొంటుంది. శిష్ట సాహిత్య కళారంగాలకు ప్రాణవాయువులు అందిస్తుంది. కొత్త పాఠకవర్గాన్ని తయారు చేసుకుంటుంది. ప్రధాన స్రవంతికి సవాలుగా నిలుస్తుంది. కాబట్టి బలీయ సాహిత్య సాంస్కృతిక వ్యవస్థ దీనిని వీల్కెనంత పక్కన పెడుతుంది. ఐతే ఈ మధ్య ప్రత్యామ్నాయ రచయితలు గతంలో లాగా రచనలు చేసి ఊరుకోవడం లేదు. తమ గురించి తాము పట్టించుకుంటు న్నారు. అజ్ఞాత అనామక కులవర్గాల నుండి ఈ రచయితలు సొంత శక్తితో, సృజనాత్మక బలంతో ప్రతిభా సంపన్నతలతో తమని విస్మరించలేని పరిస్థితి కల్పిస్తున్నారు. నాయకత్వాలకు, ఆధిపత్యాలకు పరిమితమైన శిష్ట రచయితలు విఫలమైన చోట ఈ రచయితలు తమ అస్తిత్వాలకు లిఖిత మౌఖిక సాహిత్య కళా రంగంలో చలన శీల స్థానం కల్పించడంలో విజయం సాధిస్తున్నారు. ఈ సాహిత్యాన్ని కొందరు అభ్యుదయ మేధావులు కొన్ని పేర్లు పెట్టి ప్రత్యర్థి సాహిత్యంగా భావిస్తున్నారు. శిష్టులు ఒక విధంగా ప్రజల సాహిత్య కళా సంస్కృతులను పరాయీకరిస్తే, ఈ అభ్యుదయవాదులు మరోవిధంగా పరాయీకరిస్తున్నారు. ప్రత్యామ్నాయ రచయితలు ఈ ఉచ్చుల్లో పడవద్దు. ప్రధాన స్రవంతి పన్నాగాలలో చిక్కుపడిపోవద్దు. తమతమ వ్యక్తిత్వాలను, అస్తిత్వాలను కాపాడుకోవాలి.

# పునర్విభజన పేచీ తేల్చేదెలా?

ఎప్పటినుంచో చర్చకొస్తున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అంశంపై ఎట్టకేలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నోరువిప్పారు. ఈ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగబోదని హామీ ఇచ్చారు. దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కూడా అన్నారు. ఏ విషయమైనా వివాదాస్పదమైనప్పుడు వెంటనే వివరణనిచ్చి సందేహాలను తొలగించటం ప్రభుత్వాల బాధ్యత. 2023 సెప్టెంబర్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా డీఎంకే నాయకురాలు కనిమొళి దీన్ని ప్రస్తావించారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన ప్రక్రియ అమలు చేస్తే దక్షిణాదికి, ముఖ్యంగా తమిళనాడుకు అన్యాయం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆ సమస్యే తలెత్తదని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఇప్పుడు అమిత్ షా అయినా, గతంలో మోదీ అయినా అన్యాయం జరగబోదని వాగ్దానం చేస్తున్నారు. మంచిదే. మరైతే పునర్వి భజన ఎలా ఉండబోతోంది? ఏ ప్రాతిపదికన చేస్తారు? అది చెప్పనంత కాలమూ ఈ సంశయాలు సమసిపోవు. జనాభా ప్రాతిపదికనే తీసుకుంటే అన్యాయం జరుగుతుందన్నది దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న సందేహం. అందుకు ఇతరత్రా ప్రాతిపదికలు తీసుకోబోతున్నామని తేటతెల్లం చేసినప్పుడే అందరికీ స్పష్టత వస్తుంది. దక్షిణాదితో పోలిస్తే ఉత్తరాది రాష్ట్రాలు చాలా అంశాల్లో సాపేక్షంగా వెనకబడి వున్నాయి. విద్య, వైద్యం, ఆర్థికం వగైరాల్లో దక్షిణాదిదే ముందంజ. ఇదంతా జనాభాను అదుపు చేయటం వల్లనే సాధ్యమైంది. 2011 జనాభా లెక్కల ప్రకారం బిహార్‌లో జనాభా పెరుగుదల రేటు 25 శాతంగావుంటే, కేరళలో అది 5 శాతం మాత్రమే. ఎన్నికలు జరిగినప్పుడల్లా బీజేపీ 'డబుల్ ఇంజన్ సర్కారు'ను తెరపైకి తెస్తుంది. ఆ సంగతెలా వున్నా దేశానికి 'గ్రోత్ ఇంజన్' దక్షిణాది అని చెప్పవచ్చు. అందుకే పునర్విభజనపై ఉన్న సందేహాలను పారదోలటం అవసరం. జనాభా లెక్కల సేకరణ జరిగి గణాంకాలు వెల్లడైనప్పుడల్లా ఆ ప్రాతిపదికన నియోజకవర్గాల హద్దులు, చట్టసభల్లో స్థానాల సంఖ్య మార్చాలని రాజ్యాంగం నిర్దేశిస్తోంది. దానికి అనుగుణంగా 1951, 1961, 1971 సంవత్సరాల జనాభా లెక్కల ప్రాతిపదికన లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రాల అసెంబ్లీల్లోని స్థానాల సంఖ్య మారుతూ వచ్చింది. నియోజకవర్గాల పరిధులు కూడా మారాయి. కానీ 1976లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దీనికి బ్రేక్ వేశారు. ఆత్యయిక స్థితి కొనసాగుతున్న వేళ 42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి 2001 వరకూ పునర్విభజన ప్రక్రియను స్తంభింపజేశారు.

అధిక జనాభా ఉన్న రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసి జనాభా పెరుగుదలను అరికడితే ఏ రాష్ట్రమూ స్థానాల సంఖ్యను కోల్పోకుండా ఉంటుందని ఆమె ప్రభుత్వం భావించింది. కానీ ఎప్పటిలా దక్షిణాది రాష్ట్రాలే జనాభా అదుపులో ముందున్నాయి. 2001లో తప్పనిసరై పునర్విభజన ప్రక్రియ మొదలెట్టినా అది కేవలం నియోజకవర్గాల పరిధుల్లో మార్పులకే పరిమితమైంది. స్థానాల సంఖ్య యథాతథంగా ఉండిపోయింది. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనను దృష్టిలో ఉంచుకునే ఆ పనిచేశారు.

జనాభా పెరుగుదల రేటులో అసమతౌల్యం చాలా సమస్యలకు దారితీస్తోంది. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో ఒక ఎంపీ





సగటున 30 లక్షలమంది జనాభాకు ప్రాతినిధ్యం వహించాల్సి వుంటుంది. అదే తమిళనాడులో అయితే దాదాపు 18 లక్షలమంది జనాభాకు ప్రతినిధిగా ఉంటారు. అంటే పునర్విభజన ప్రక్రియ ప్రాతిపదిక అన్ని అంశాల్లోనూ సమతుల్యతను సాధించాల్సి వుంటుంది. 1977 నాటి లోక్‌సభలో ప్రతి ఎంపీ సగటున 10.11 లక్షల జనాభాకు ప్రాతినిధ్యంవహించారు. అయితే అన్ని నియోజకవర్గాలూ ఈ చట్రంలో ఇమిడే అవకాశం ఉండదు గనుక కాస్త అటూ ఇటూగా నిర్ణయించారు. జనాభా లెక్కల సేకరణలో ఇప్పటికే మనం నాలుగేళ్లు వెనకబడి వున్నాం. కానీ కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ అంచనా ప్రకారం ప్రస్తుత జనాభా దాదాపు 143 కోట్లు. ఈ జనాభాకు 1977 నాటి ప్రాతిపదికన ఎంపీ స్థానాలు నిర్ణయించాల్సివస్తే వాటి సంఖ్య ఇంచుమించు 1,400కు చేరుతుంది. దీని ప్రకారం యూపీ స్థానాల సంఖ్య (ఉత్తరాఖండ్ కలుపు కొని) 85 నుంచి మూడురెట్లు పెరిగి 250కి చేరుతుంది. బిహార్‌కు (జార?ండ్ కలుపుకొని) ప్రస్తుతం ఉన్న 25 స్థానాలూ 82కు చేరుతాయి. తమిళనాడుకు దాదాపు రెట్టింపు సీట్లు పెరిగి 39 నుంచి 76 అవుతాయి. కేరళకు మాత్రం ప్రస్తుతం ఉన్న 20 కాస్తా 36 అవుతాయి. నియోజకవర్గానికి 20 లక్షల జనాభా ఉండాలనుకుంటే మొత్తం స్థానాలు 707 అవుతాయి. కానీ అలా జరిగితే తమిళనాడు స్థానాల సంఖ్య ఇప్పుడున్న మాదిరే ఉండిపోతుంది. కేరళ మాత్రం రెండు స్థానాలు కోల్పోతుంది. యూపీ మాత్రం 126కు చేరుతుంది. మన నూతన పార్లమెంటు భవనం 888 మంది ఎంపీలు ఆసీనులు కావటానికి వీలుగా నిర్మించారు. ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకుండా, ఉన్న స్థానాలు కోల్పోకుండా పునర్విభజన ఉంటుందని అమిత్ షా చెప్పటం ఊరట కలిగిస్తుంది. కానీ జమ్మూ, కశ్మీర్‌లో జరిగిందేమిటి? అక్కడ అసెంబ్లీ స్థానాలు (లద్దాఖ్ మినహా) 83 నుంచి 90కి చేరు కున్నాయి. కొత్తగా పెరిగిన 7 స్థానాల్లో హిందువులు అధికంగా వున్న జమ్మూకు 6 వస్తే, ముస్లింల ప్రాబల్యంవున్న కశ్మీర్‌కు ఒక్కటి మాత్రమే పెరిగింది. అందుకే కేవలం అన్యాయం జరగదన్న హామీ మాత్రమే సరిపోదు. పునర్విభజన ప్రక్రియకు ఇక ఎంతో సమయం లేదు గనుక దానికి అనుసరించే ప్రాతిపదికలేమిటో తేటతెల్లం చేయటం అవసరం. అది చేయనంత కాలమూ సందేహాలు ఉత్పన్నమవుతూనే ఉంటాయి. వాటిని అబద్ధాలుగా కొట్టిపారేసినంత మాత్రాన సమసిపోవు.

# ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు..




**ఉప్పల్,మార్చి 02 (సూర్యరేఖ)** రామంతపూర్ లోని కామాక్షిపురం శ్రీ సంజీవ ఆంజనేయ కాశీ విశ్వనాథ్ దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన, నంది, దత్తాత్రేయ, సుబ్రహ్మణ్యస్వామి, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.ప్రతిష్టాపన కార్యక్రమానికి రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్పొరేటర్ కు ఆలయ కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ కు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిండేరు హనుమంతరావు,దేవాలయ అధ్యక్షులు గాదె నాగరాజు ప్రధాన కార్యదర్శి బాలాచారి, కోశాధికారి కృష్ణారావు, కార్యనిర్వహణ కార్యదర్శి పలుగుల అంజయ్య పటేల్,అశోక్ రాజా,శంకర్ గౌడ్, బిజెపి నాయకులు తమ్మలి రవి,కల్మ కల్లలింగం, సుధాకర్ రెడ్డి,దర్శనాల సుధాకర్, అరుణ,కాలనీ వాసులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు రూ.99లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం..




## కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,మార్చి 02 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని రామంతాపూర్ టీవీకాలనీ, శ్రీరమణపురం కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. శ్రీరమణపురం,టీవీకాలనీలలో సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.99 లక్షల నిధులు మంజూరు చేయించి రెండు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు.కార్యక్రమంలో టీవీకాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరెడ్డి,శ్రీరమణపురం అధ్యక్షులు యాదగిరి, రాఘవేందర్, భవాని, రాఘవీర్, ఇందుమతి, కవిత,కెన్ చారి, ఉమామహేశ్వర్ రావు,సంతోష్,లుద్ రెడ్డి, పాండు,అదంకి యాదగిరి,పూస శ్రీనివాస్,రాజు,సాయి బాబా, ఏ.శ్రీనివాస్ లింగ స్వామి యాదవ్ పాల్గొన్నారు.

## చిలుకానగర్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం..

### ప్రతిష్ఠత కోసం పూర్తిస్థాయి కార్యవర్గం నియామకం..



**ఉప్పల్,మార్చి 02 (సూర్యరేఖ)** చిలుకానగర్ క్రిష్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్య సలహా దారులైన రెవ.కే.జేమ్స్ రాజ్ సమక్షంలో కార్యవర్గం పటిష్టపరిచేందుకు సమావేశం నిర్వహించారు.చిలు కానగర్ క్రైస్తవ సమాధుల స్థలం విషయంలో విస్తృతంగా చర్చించారు.ఈ సమాధుల స్థలం దాదాపుగా నిండిపోయినది.సమాధుల స్థల పరిరక్షణకై అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించారు.ఈ సందర్భంగా పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. కార్యవర్గంలో ముఖ్య సలహాదారులుగా రె.కెవ. జేమ్స్, రెవ.కె.కిరణ్ కుమార్,రెవ.పీటర్పాల్ మేళ్ళ రెవ.జి. సురేష్,చైర్మన్ వి.ఆర్.స్వర్ణలత,వైస్ చైర్మన్ పల్లాటి ఇస్సాక్, ప్రెసిడెంట్ వి.బి. నర్సింహ్మా,వైస్ ప్రెసిడెంట్ యం. సాయిలు, జి.గణేష్,వీ. ఆర్.నవీన్, ప్రధాన కార్యదర్శి మారపాక పాల్ నాగయ్య,జాయింట్ సెక్రట్రీలు యం. సంపత్ కుమార్, సి.హెచ్.రాజు, డి.సుందర్ రాజ్, కోశాధికార్లు పల్లాటి డేవిడ్,సురపంగ శ్యామ్, కార్యనిర్వాహకులు వడ్డేపల్లి వెంకటేష్,కె.ఫ్రాన్సీస్, ఆర్.ప్రేమ్ కుమార్,జి. భరత్,వీ.ఆర్.పృధ్వీ,కార్యవర్గ సభ్యులు పల్లాటి ఆదాం, సుక్క హరిబాబు,యం. అశోక్, కె.దయాకర్, జి.సామేల్, డి.ఎహెజ్కేల్ తదితరులు కొనసాగుతారని తీర్మానించారు.

# జనం సమస్యలే కాదు.... సంక్షేమంలోనూ ముందుంటారు




**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,మార్చి 02 (సూర్యరేఖ)** ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకొస్తూ పరిష్కారం మార్గం చూస్పిస్తున్న కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు, వారి కుటుంబాల సంక్షేమంలోనూ ముందున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిభిరాన్ని ఆయన స్థానిక ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,సింగిరెడ్డి దన్ పాల్ రెడ్డి,సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,లతో కలిసి ప్రారంభించారు. జన చైతన్య కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల కుటుంబాలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం గ్రేటర్ హైదరాబాద్ లోనే ఆదర్శంగా ఉందని పేర్కొన్నారు.తన వంతుగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ రాములు, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, నాయకులు కాసం మైపాల్ రెడ్డి,బొజ్జ రాఘవరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ కుమారస్వామి,రహీం కొండూరి మురళి పంతులు ఏనుగు సీతారాంరెడ్డి,గగన్,గంప కృష్ణ,మొగిలి రాఘవరెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో సీనియర్ సిటిజన్స్ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తాం..



**నాచారం కార్పోరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**

**ఉప్పల్,మార్చి 02 (సూర్యరేఖ)** నిరుప యోగంగా ఉన్న ప్రభుత్వ స్థలంలో సీనియర్ సిటిజన్స్ కొరకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని నాచారం డివిజన్ సీనియర్ సిటిజన్ సభ్యులు ఆదివారం కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ....తప్పకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో సీనియర్ సిటిజన్స్ భవనం నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాయిబాబా,ప్రేమ్ కుమార్,ఎల్లేష్, శ్రీశైలం, జగన్నాథం, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## కురుమ యువ చైతన్య సమితి నూతన కార్యవర్గం..



**కామారెడ్డి,మార్చి 02(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల గొల్లపల్లి గ్రామంలో కురుమ యువ చైతన్య సమితి నూతన కార్యవర్గం ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు.కురుమ యువ చైతన్య సమితి జిల్లా అధ్యక్షులు మామిడి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి.అధ్యక్షుడిగా కందూరి నరేష్ కురుమ,ఉపాధ్యక్షులుగా మహేష్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా రెడ్డి మల్లేష్ కురుమ,ప్రధాన కార్యదర్శిగా కేడీ సుమన్ కురుమ,కోశాధికారిగా కందూరి మహేష్ కురుమ,ప్రచార కార్యదర్శిగా జిల్లా నాగరాజు కురుమ,కార్యదర్శిగా కందూరి సుధాకర్ కురుమ,సలహాదారులుగా కందూరు లింగం కురుమ, కందూరి నర్సింలు కురుమ,కార్యవర్గ సభ్యులు ఒక జేపీ మహేష్, జీర్లపాల బీరయ్యరెడ్డి,బీరయ్య,లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి వ్యవస్థాపక సభ్యులు చెలిమేటి గంగాధర్ కురుమ,జిల్లా నాయకులు వెంకంపల్లి దేవయ్య కురుమ,మండల నాయకులు పరస మహేష్ కురుమతోపాటు గొల్లపల్లి కురుమ బాంధవులు పాల్గొన్నారు.


## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి..

**ప్రారంభించిన మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్**



**యాచారం,మార్చి02(సూర్యరేఖ)** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్ అన్నారు.ఆదివారం యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో మాజీ సర్పంచ్,డాక్టర్ రాజు నాయక్ తల్లి రూప్లి భాయి జ్ఞాపకార్థంగా ఎపిఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని,క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమన్,బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోపాల్, వర్త్యావత్ గణేష్,యంజాల చందు,మాజీ వార్డ్ నెంబర్ కొప్పు బుగ్గ రాములు,పసులాది కరుణాకర్ రెడ్డి,కొప్పు కిషన్,వోలవోతు మహేష్,కొప్పు నరేష్,నక్క శివరాజ్ గ్రామ ప్రజలు ఆటగాళ్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ శ్రేణులు..






**నిజాంపేట,మార్చి02(సూర్యరేఖ)** మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లచ్చపేట రాములు గౌడ్,మేనకోడలు కందనూరి లక్ష్మి నాగరాజ్ గౌడ్,ల కుమార్తె,సాధ్విక వివాహం సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ కార్యక్రమానికి నిజాంపేట మండల బీఆర్ఎస్ నాయకులతో పాటు కత్తి కార్తీకగౌడ్, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు సొసైటీ చైర్మన్ బాపురెడ్డి,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చల్మేటి నాగరాజు,ప్రధాన కార్యదర్శి బజార్ స్వామిగౌడ్, యూత్ అధ్యక్షులు మావురం రాజు,రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంగు స్వామి,డాక్టర్ బిక్షపతి గౌడ్,శ్రీనివాస్, మల్లేశం,నగేష్,చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు...

**హైదరాబాద్ :** మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళ్లు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలు మట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్థితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యాయి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్థితులు వచ్చాయి.కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది.మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే





## ఎట్టకేలకు రోడ్డు పనులు పున: ప్రారంభం..
## హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

**నిజాంపేట,మార్చి02(సూర్యరేఖ)** మండల కేంద్రం నుండి నస్కల్,రాంపూర్, నందగోకుల్,చల్మెడ,గ్రామాలకు రోడ్డు పనుల నిమిత్తం కంకర పోసి సంవత్సరం గడుస్తున్నప్పటికీ రోడ్డు పనులు ప్రారంభించకపోవడంతో గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది.దీంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు,ల చొరవతో రిలే నిరాహార దీక్షలు విరమింపజేసి 15 రోజుల్లోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని గ్రామస్తులకు నచ్చజెప్పి రిలే నిరాహార దీక్ష విరమింప చేశారు.రోడ్డు పనుల కొరకై ఇచ్చిన మాట కట్టుబడి ఉండి రోడ్డు పనులు ప్రారంభించడంతో మండల కాంగ్రెస్ నాయకులు ఇరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రోడ్డు కొరకు నిధులు కేటాయించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్లకు కక్కుతి పడి రోడ్డు పనులు ప్రారంభించ లేక పోయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల సంక్షేమం కోసం అని నిత్యం పనిచేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు.నస్కల్ రోడ్డు విషయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రోడ్డు పనులకు కృషి చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,లకు ఇరు గ్రామాల ప్రజల తరఫున మండల కాంగ్రెస్ నాయకుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి,మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, ముత్యాల సత్యనారాయణ రెడ్డి,పంజా మహేందర్, నసీరుద్దీన్, బక్కన్నగారి లింగం గౌడ్,సరాఫ్ యాదగిరి, మధుసూదన్ రెడ్డి, కొమ్మాట బాబు,లక్ష్మాగౌడ్,వినోద్ నాయక్,వెంకటేష్ గౌడ్, రాజిరెడ్డి,రాజేందర్ గౌడ్,దేశెట్టి లింగం,లక్ష్మణ్ గౌడ్, సులేమాన్,మెట్టు వెంకట్,గందే రాములు, రవినాయక్, శ్రీకాంత్ గౌడ్,సామల మహేష్,బాబు,లాయర్ తాడెం వెంకట్, బాగులు గౌడ్,ఎల్లం యాదవ్,దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి..





## ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్యే ప్రధాన ఎజెండా..
## టిల్ లీడర్స్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,మార్చి02(సూర్యరేఖ)**ప్రైవేట్ విద్యా సంస్థలు పేద ప్రజ విద్యార్థులను ప్రోత్సహించేలా విద్య బోధనను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ప్రభుత్వం సైతం ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తూనే ప్రైవేట్ విద్యా సంస్థల్లోనూ పేద విద్యార్థులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆదివారం ఆనంద్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ లీడర్స్ స్కూల్‌ను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...విద్య అనేది ప్రతి ఒక్కరికి తప్పనిసరి అనే గొప్ప ఉద్దేశ్యం తెలంగాణ ప్రభుత్వానికి ఉందని,ఈ మేరకు ప్రస్తుత ప్రభుత్వం ముందు చూపుతో విద్యను ప్రోత్సహిస్తుందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా విద్య వ్యవస్థను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని వివరించారు.ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మరువలేనివని కొనియాడారు.ఆనంద్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన లిటిల్ లీడర్స్ స్కూల్ ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా పాఠశాను ఏర్పాటు చేసిన నిర్వాహకులు రాలు పల్లవి దత్తకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు తమ జీవితాలను తీర్చిదిద్దుకునేందుకు పాఠశాలలకు వస్తుంటారని,వారికి భరోసాను ఇవ్వాల్సిన అవసరం ఉంటుందని పల్లవిదత్తకు సూచించారు.ఈ మేరకు పాఠశాల చొరవతో పని చేయాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన సహాయ సహకారాలను తన వంతుగా అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు రాందాస్ ముదిరాజ్,మాజీ కార్పొరేటర్లు,ప్రతినిధులు సురేష్ గౌడ్, సాగర్ గౌడ్,శ్రీనాథ్ రెడ్డి,పద్మావతి పాపయ్య,నిఖిల సంగారెడ్డి,ఆల్ కాలనీ ఫెడరేషన్ సభ్యులు నరేందర్ బాబు, నదీమ్,వినయ్ రెడ్డి, అశోక్, మహేష్, శ్రీనివాస్, పరిమళ రాజ్ తో సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు





## ముఖ్య అతిథిగా అభిషేక్ రెడ్డి

**తుర్కయంజాల్,మార్చి02(సూర్యరేఖ)** తుర్కయంజాల్ చౌరస్తాలో దివంగత మాజీ శాసనసభ్యులు స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88 వ జయంతి ఉత్సవాలు ఆదివారం తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గంప రామారావు ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్ రెడ్డి హాజరయ్యారు.తుర్కయంజల్ మున్సిపాలిటి పరిధిలో బ్రాహ్మణ బంధువుల వినియోగార్థం,అపర కార్యక్రమాల కోసం భవన నిర్మాణం కోసం అనువైన భూమిని కేటాయించమని కోరారు.దీంతో శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్ రెడ్డి అంగీకరించి సుముఖత వ్యక్తం చేసి లంగా స్పందించారు.ఓ బ్రాహ్మణ మహిళకు శ్రీవైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ.6 వేల చెక్కును అందజేశారు.అనంతరం పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్,గంప రామారావు అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ..బ్రాహ్మణులు సమాజంలో గుర్తింపు ఉన్న ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని బ్రాహ్మణుల సమస్యలపై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వివరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్,తెలంగాణా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు పోచంపల్లి రమణారావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు,రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్,కానాల శ్యాంసుందర్ రావు,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గంపా రామారావు,ధనరాజ్ గౌడ్,ముత్యాల రాజశేఖర్ రావు,మాజీ కౌన్సిలర్లు కొషికె ఐలయ్య,కాకుమాను సునీల్,కుంట గోపాల్ రెడ్డి,సామా భీమ్ రెడ్డి,మేతరి దర్శన్,ఇతర బ్రాహ్మణ బంధువులు పాల్గొని ఘనంగా నివాళుల్పరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన డాక్టర్ మోహన్ నాయక్




**నిజాంపేట,మార్చి02(సూర్యరేఖ)** మండల పరిధిలో నస్కల్ గ్రామానికి చెందిన ఎమ్మ రాజ్యం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్,దృష్టికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తీసుకెళ్లగా ఆదివారం డా.మోహన్ నాయక్,దయ హృదయంతో స్పందించి మృతుని కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, మాలవత్ బాబు, సిద్దయ్య, రాజు, రవి, స్వామి, నాగరాజు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న కళ్యాణానికి రండి.



**కామారెడ్డి,మార్చి 02(సూర్యరేఖ)** మల్లన్న కళ్యాణానికి రావాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ని గొల్లపల్లి యాదవ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రికను సంఘం నేతలు అందజేశారు.కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండలం,గొల్లపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణానికి రావాలని గొల్లపల్లి యాదవ సంఘం నాయకులు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద మల్లేష్ యాదవ్,రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ నారెడ్డి దశతిరెడ్డి,మరికంటి బుచ్చన్న, రామారెడ్డి,మండల మాజీ రైతు కమిటీ అధ్యక్షులు గురజాల నారాయణరెడ్డి,మాజీ గొల్లపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రెడ్డి మల్లేష్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,ఉప సర్పంచ్ పోతునూరు ప్రసాద్, గొల్లపల్లి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టియుడబ్ల్యూజే విలేకరులు..



**రామాయంపేట,మార్చి 02 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణలోని మెహర్ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగిన జర్నలిస్టు తుజాల శ్రీనివాస్ గౌడ్ కూతురు వివాహానికి టియుడబ్ల్యూజే ప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిజి శ్రీనివాస్ శర్మ,అధ్యక్షులు బసనపల్లి మల్లేశం దేవరాజు,రాజా కిషన్,మర్కు నగేష్, రామారాపు యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.


## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్



**కామారెడ్డి,మార్చి 02(సూర్యరేఖ)** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండగ అని పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ ను అవతరించిందని,క్రమశిక్షణ దాతృత్వము ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం అని ఆమె అన్నారు.భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసాన్ని జరుపుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య
సోమవారం 3 మార్చి 2025

# సోషల్ వర్క్ అసోసియేషన్ ఆఫ్ బీజేఎంసీ ఆధ్వర్యంలో క్రీడాకారులను సన్మానించిన యువకులు

**రాజేంద్రనగర్,మార్చి 02** చిన్నప్పటి నుంచే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి పెట్టాలని సోషల్ వర్క్ అసోసియేషన్ ఆఫ్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రతినిధులు తెలిపారు.కార్పోరేషన్ పరిధిలోని భవాని కాలనీ నివాసి అయిన కావడి ఆనంద్ బాబు,కవితల ప్రథమ పుత్రిక కావడి జిషిత గత నెలలో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన అండర్ 16 కేటగిరి ఆల్ ఇండియా కరాటే పోటీల్లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించింది.అదే విధంగా అభ్యుదయనగర్ కాలనీలో ఎర్ర నాగరాజ్,సునీతల కుమారుడు ఎర్ర హర్షిత్, కాట,కుమితే కరాటే విభాగంలో రాష్ట్ర స్థాయిలో రెండు బంగారు మెడల్ సాధించారు.ఈ విజయాన్ని సాదించినందుకు జిషిత,హర్షిత్ ను సోషల్ వర్క్ అసోసియే షన్ఆఫ్ బీజేఎంసీ సభ్యులు నరేంద్ర బాబు ప్రమీల కుమారి,విజయ్ పద్మనాభన్,భవాని కాలనీ అధ్యక్షులు అశోక్,19 వ వార్డ్ మాజీ కార్పొరేటర్ ప్రతినిధి నరేందర్ నాగుల,8వ వార్డు మాజీ కార్పొరేటర్ భూపాల్ గౌడ్ లు పాల్గొని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, చిన్నలు పాల్గొని అభినందనలు తెలిపారు.

# కార్మెల్ పాఠశాలలో 2004-05 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు

**మందమర్రి,మార్చి02(సూర్యరేఖ)**పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి తెలుగు మీడియం పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని కార్మెల్ పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన వేడుకలు పలువురిని అలరించాయి.ఎక్కడెక్కడో స్థిర పడిన వారు ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలువడంతో వారి ఆనందానికి అవధులు లేక కొందరు ఉద్వేగానికి లోనయ్యారు.పదవ తరగతి తర్వాత ఉన్నత చదువులు పూర్తి చేసి ఉద్యోగం,కుటుంబాలతో బిజీగా ఉంటున్న బాల్య మిత్రులు ఒక్క చోటికి చేరి సందడి చేశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని చిన్ననాటి గత స్మృతులను, మధురానుభూతులను నెమరేసుకున్నారు.ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఉదయం నుండి ఆడి పాడి సందడి చేసిన స్నేహితులు ఒకరి కొకరు వీడ్కోలు చెప్పుకునే సమయం మొదలు కావడంతో బరువెక్కిన గుండెలతో



ఒకరినొకరు గట్టిగా హత్తుకుని ఒకవైపు సంతోషాన్ని మరో వైపు భాగోద్వేగంతో పయనమయ్యారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జేవిఆర్ రెక్స్ ఎస్ జే,పూర్వ విద్యార్థులు, గురువులు తదితరులు పాల్గొన్నారు.


## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇబ్రహీంపట్నం,మార్చి02(సూర్యరేఖ)** పోల్కంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత కలుసుకొని చాలా ఉత్సహంగా గడిపారు.ముందుగా సరస్వతి మాతకు దీపారాధన చేసి తరువాత చనిపోయిన ముగ్గురు మిత్రులకు నివాళులర్పించారు.అలాగే గురువులకు సన్మానం చేశారు.గురువులు హెడ్ మాస్టర్ అబ్బయ్య మాట్లాడుతూ..అన్నింటికి మించిన బంధం స్నేహ బంధమని,కులమతాలకు అతీతంగా ఉంటూ అందరూ కలిసి ఉండాలని, ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకోవాలని సూచించారు.అనంతరం లింగప్ప మాట్లాడుతూ.. విద్యార్థులను చూసి చాలా సంతోషం వ్యక్తం చేశారు.ఉన్నత శిఖరాలలో ఉండాలని సూచించారు.డేవిడ్ మాట్లాడుతూ.. పోల్కంపల్లిలో ఉన్నత పాఠశాల లేక విద్యార్థులు రాయపోల్ వెళ్ళేవారని అలాంటి పరిస్థితిలో రాఘవ రావు చొరవతో 1994 లో ఇంత పెద్ద స్కూల్ నిర్మించి ఇచ్చిన మారం రాజు రాఘవరావుకు ఎల్లప్పుడు ఋణపడి ఉండాలని సూచించారు.తెలుగు పండిట్ బాలరాజు తన పదునైనా మాటలతో తెలుగు పద్యాలు పాడి వినిపించారు.ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సమస్యలు,విద్య వ్యవస్థ మెరుగుపడడానికి గవర్నమెంట్ స్కూల్ పునర్జీవన కోసం అందరూ కలసి తోడ్పాటు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కిస్మత్ పూర్ లో విద్యుత్తులేని ప్రాంతాలు

**బండ్లగూడ,మార్చి 02** కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు.సెక్షన్ పరిధిలోని రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు శ్రీ సాయికాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ,ఫైన్ ఆర్ట్స్ కాలనీ,ఎన్నారై టౌన్షిప్,రాధా రియాలిటీ,వివేకానంద కాలనీ,యాదాద్రి కాలనీ,ఓంనగర్ కాలనీ,ఎస్ఎం ఎంక్లేవ్ 1,2,సిఎల్ విల్లాస్,పూజా విల్లాస్, రాక్ చర్చ్, కీర్తి విల్లాస్,కిస్మత్పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కిస్మత్పూర్ గ్రామం,రాఘవేంద్ర కాలనీ, శివ సాయికాలనీ,బాబమ్మ కాలనీ,వినాయక్ నగర్, మైత్రి కాలనీ,మారుతికాలనీ,ఎస్సీ బస్తి,శ్రీకృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విల్లాస్,ఓఎన్ ఎక్స్ విల్లాస్,గృహ శిల్పి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్, బండ్లగూడ విద్యుత్ ఫ్రీడమ్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు ఆరే మైసమ్మ ప్రధాన రహదారి,కాళికా నగర్,ఎన్ఎఫ్ సి కాలనీ, మల్లికార్జుననగర్,ఆదర్శనగర్ రోడ్ నెంబర్1,5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రీ నగర్,వికాస్ నగర్,ద్వారకా నగర్, యాదవ మిత్రకాలనీ,శిరిడి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంత్ కమ్యూనిటీ హాల్, భారతి నగర్,



డాన్ బెస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు మిచల్ కాలనీ,వినాయక నగర్, డిడికాలనీ, కాళీ మందిర్,ఎన్ఎఫ్ సికాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయనగర్, అరుణోదయ నగర్, సంధ్యానగర్,జిఆర్ నగర్,మాచన్నపల్లి ఎంక్లేవ్ ప్రాంతాలలో వివిధ పనుల నిర్వహణ నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.విద్యుత్తు వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుని పుట్టిన రోజు వేడుకలు

**మందమర్రి,మార్చి02(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో జరిగిన వేడుకలకు మందమర్రి పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ హాజరై ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర యువజన కాంగ్రెస్ ను సమర్థవంతంగా నడిపిస్తూ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా తమ దైన ముద్ర వేస్తున్న జక్కిడి శివ చరణ్ రెడ్డికి తెలంగాణ యూత్ వెన్నంటి ఉంటుందని యూత్ కాంగ్రెస్ కార్యక్రమాలు పట్టణంలో కూడా పెద్ద ఎత్తున చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సై నరేందర్ పదవి విరమణ అభినందన సభ

**-ఉప్పల్ ఎస్సై నరేందర్ దంపతులను సన్మానించిన పోలీస్ అధికారులు**




**ఉప్పల్,మార్చి02(సూర్యరేఖ):** పోలీసుశాఖలో సుమారు 36 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలందించి అధికారులు తోటి ఉద్యోగుల మన్ననలను పొందిన ఉప్పల్ పోలీసుస్టేషన్ ఎస్సై ఎడ్ల నరేందర్ పదవీ విరమణ అభినందన సభ ఉప్పల్ భగవత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో ఆదివారం నిర్వహించారు.అభినందన సభకు అడిషనల్ డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోలీసుశాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవీ విరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని,ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పక ఉంటుందని,ఆయన డిపార్టుమెంట్ కు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని పదవీ విరమణ అనంతరం ఎలాంటి అవసరం వచ్చినా ఎల్లవేళల సహాయపడుతామని పేర్కొన్నారు.అనంతరం మల్కాజ్ గిరి ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ..రిటైర్మెంట్ తర్వాత శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజమన్నారు.అనంతరం ఎస్సై నరేందర్ దంపతులను అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఇన్ స్పెక్టర్ ఎన్.ఎలక్షన్ రెడ్డి,క్రైమ్ సీఐ రామలింగారెడ్డి,ఇంటలిజెన్స్ సీఐ రవి,ఎస్బిసిఐ రవికుమార్,ఎస్సైలు కోటేశ్వరరావు, చిరంజీవి,మాధవరెడ్డి,మధు,పోలీస్ సిబ్బంది బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు




**మందమర్రి,మార్చి02(సూర్యరేఖ)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దుళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఏరియాలోని కేకే ఓసీపిలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకే ఓసిపి మేనేజర్ రామరాజు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని,ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్గా సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు.ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్పూర్తిగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివై ఎస్ఎస్ఓ రవీందర్,యూనియన్ నాయకులు కేకే ఓసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మజీద్ ముందు సొంత డబ్బులతో మురికి కాలువ నిర్మించిన మైనార్టీ యువ నాయకుడు మక్సూద్



**ఆంధోల్,మార్చి02(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం గ్రామంలో గల జామమజీద్ ముందు వున్న మురుకి కాలువ పాడైనందువల్ల వర్షం పడ్డప్పుడు మురికి నీరు రోడ్డుపై రావడంతో మైనార్టీ కాలనీవాసులు మొత్తం రోగాల భారీన పడి హాస్పిటల్ల పాలు అయిన సంఘటనలు చాలా ఉన్నాయి.ఈ విషయమై గ్రామస్థాయిలో వుండే మక్సుద్ పెద్ద మనసు చేసుకొని రూ.3.50 లక్షల ఖర్చు పెట్టి సీసీ బెడ్ వేసి మురికి కాలువ నిర్మించారు.ఈ సమస్యను గమనించిన రాయికోడు మండలం మైనార్టీ యువ నాయకుడు మహమ్మద్ మక్సూద్ మియా వెంటనే స్పందించి అక్కడ వున్న మురికి కాలువను వెంటనే నిర్మించడం జరిగింది.ఎన్నో సంవత్సరాల నుంచి నిర్మించని మురికి కాలువను మక్సుద్ మియా తన సొంత నిధులతో రూ.3.50 లక్షలతో వేయించారు.ఆయన చేసిన గొప్ప పనికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఆయనకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గ్రామ ప్రజలు,మైనార్టీ సోదరులు కోరుకున్నారు.అనంతరం మక్సూద్ మాట్లాడుతూ..కులమతాలకతీతంగా ఏ గుడికైనా తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని,ఇలాంటి కార్యక్రమాలు ఈ సంవత్సరంలో ఎన్నో గుడిలకు,యూత్ సభ్యులకు ఏ ఒక్కరూ చందా అడిగిన కాదనను అని తోచిన సహాయం చేస్తా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సదర్,నాయబ్,పసియోద్దీన్,ఆరీఫ్,జావీద్,మైనార్టీ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# జిల్లాల వారీగా నివేదికలు
# నామినేటెడ్ కసరత్తు


**అదిలాబాద్ :** నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. మార్చి 10వ తేదీలోపు నియామకాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఈ ప్రకటన చేశారు. దీంతో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మళ్లీ పట్టాలెక్కనుంది.టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి?. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని స్పష్టం చేశారు. ఇది నిరంతర ప్రక్రియ.. ఒకరోజుతో ముగిసేది కాదన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారుపార్టీ జెండా మోసినవారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది. పార్టీ కోసం కష్టపడినవారికే నామినేటెడ్ పదవులు ఇచ్చాం. సుదీర్ఘకాలంగా పని చేసినవారికి కొంతమందికి అవకాశాలు రాలేదు. వారినికాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉంది. రాబోయే రోజుల్లో వారికి తప్పకుండా ప్రాధాన్యత కల్పిస్తాం. వివిధ జిల్లాల్లో ఖాళీగా ఉన్న కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాల్సి ఉంది. మార్చి 10 లోగా అన్ని జిల్లాల్లో నియామకాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ మంత్రులకు ఆదేశాలు ఇస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు.పదవులు వచ్చిన వారూ పార్టీ కోసం కష్టపడాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పనితీరు సరిగా లేని వారికి రిన్యూవల్ ఉండదని క్లారిటీ ఇచ్చారు. "ప్రభుత్వం చేసే మంచిని మైక్ లో చెప్పండి? చెడును చెవిలో చెప్పాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.మన సక్సెస్ స్టోరీని మనమే చెప్పుకోవాలి. మన ప్రభుత్వం కులగణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది. పెద్ద పెద్ద విమర్శకులు కూడా మన



ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు.. మన సక్సెస్ స్టోరీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని రేవంత్ రెడ్డి నేతలకు దిశానిర్దేశం చేశారు.రూ.4200 కోట్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేసింది. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నాం. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచడంతోపాటు భూమిలేని పేదల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్నాం.ఇది మన చిత్తశుద్ధికి నిదర్శనం ప్రభుత్వం చేసిన పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు మనమంతా కసితో పనిచేయాలని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "మోదీని గద్దె దించే వరకు మనం కష్టపడాలి. రాహుల్ గాంధీ పట్టుదలతోనే కులగణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేయగలిగాం. రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే ఇన్ని చేయగలిగితే? దేశంలో కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకొస్తే ఇంకెన్ని చేయొచ్చు. దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ గ్రామగ్రామాన తిరుగుతున్నారు. అలాంటి రాహుల్ గాంధీని ప్రధానిని చేసేవరకు విశ్రమించొద్దు రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ఎజెండాగా పనిచేయాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సౌత్ హైదరాబాద్ పరుగులు

**హైదరాబాద్ :** రైజింగ్ తెలంగాణ పేరుతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. మరో భారీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత రింగ్ రోడ్డు నుంచి త్వరలోనే నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసం దానంగా దాదాపు.. 41.5 కిమీ మేర నిర్మించను న్నారు. దీనికి దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా పేరును పెట్టాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ. 4.030 కోట్ల మేర ఖర్చు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అంచనాలు రూపొందించగా.. హైదరాబాద్ నగరాన్ని దక్షిణం వైపు విస్తరించాలన్న రేవంత్ ఆలోచనలకు ఈ ప్రాజెక్టు కీలకంగా పని చేస్తుందని అంటున్నారు.హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా రూపొందించాలనే ప్రణాళికల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఫూచర్ సిటీ నిర్మాణంతో పాటుగా మహానగరాన్ని అన్ని వైపులా విస్తరించాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక. అందుకు తగ్గట్టుగానే.. ఓవైపే నెలకొన్న పరిశ్రమలు, ఐటీ సెక్టార్ వంటి రంగాలను నగరం చుట్టూరా విస్తరించేందుకు.. ఫ్యూఛర్ సిటీని శంషాబాద్ వైపు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆలోచనలకు కొనసాగింపుగా.. మరో భారీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఇందులో భాగంగా.. ప్రస్తుతం నగరం చుట్టూ ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు రావిర్యాల ఇంటర్ ఛేంజ్ నుంచి ఆమన్ గల్ దగ్గర ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 41.05 కి.మీ మేర నిర్మించనున్నారు. ఓఆర్ఆర్ ? ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానంగా ఈ నూతన హైవే ఉండాలన్నది సర్కార్ ఆలోచనగా కనిపిస్తోందిప్రస్తుత మహానగరానికి ఓఆర్ఆర్ బాటలు వేస్తే.. భవిష్యత్ విశ్వనగర ఆవిష్కరణలో ఆర్ఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందన్నది తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే.. నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ, ఆదిభట్ల వంటి కీలక ప్రాంతాల నుంచి ఆమన్ గల్, దాని




సమీప ప్రాంతాలకు రవాణాను సులభతరం చేయొచ్చని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు అయిన ఫ్యూచర్ సీటీకి సకల సౌకర్యాలు, అన్ని వైపుల నుంచి ప్రయాణ మార్గాల్ని అనుసంధానించేందుకు.. ఈ రహదారి నిర్మించాలని ఆలోచిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల్ని రేవంత్ సర్కార్.. హైదరాబాదా మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ , హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ లకు అప్పగించారు.రేవంత్ సర్కార్ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని తలపెడుతున్న ఈ ప్రాజెక్టు కోసం ఫిబ్రవరి 28 నుంచి ఊఓఆం బిడ్లు ఆహ్వానించనున్నట్లు తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు నిర్మించేందుకు అర్హులైన బిడ్డర్లు, ఏజెన్సీలు కొటేషన్లు సమర్పించాలని కోరారు. కాగా.. ఈ రతన్ టాటా రేడియల్ రహదారిని రెండు ఫేజ్ లలో నిర్మించనున్నారు. ఇందులో మొదటి భాగాన్ని ఓఆర్ఆర్ దగ్గరి రావిర్యాల నుంచి మీర్ ఖాన్ పేట్ వరకు 19.2 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.1,665 కోట్ల అంచనా వ్యయాన్ని ఖర్చు చేయనున్నారు.రెండో దశలో మీర్ ఖాన్ పేట నుంచి ఆమన్ గల్ దగ్గరి ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ రోడ్డు వరకు 22.30 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 2,365 కోట్లను వెచ్చించనున్నట్లు సమాచారం. రేవంత్ సర్కార్ తలపెట్టిన ఈ ప్రతిపాదత రహదారిని 6 లేన్లతో నిర్మించనుండగా.. ఇది ఇబ్రహీం పట్నం, మహేశ్వరం,కందుకూరర్, యాచారం, కడ్తాల్, అమన్ గల్ మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని 14 గ్రామాల నుంచి వెళ్లనుంది.

# ఎయిర్ పోర్టు పనులు పరుగులు

**వరంగల్ :** వరంగల్ వాసుల ఎయిర్ పోర్టు కల ఫలించబోతోంది. కేంద్రం అధికారికంగా మామునూరు ఎయిర్ పోర్టును పునరుద్ధరించడానికి ఆదేశాలు జారీ చేసింది. రన్ వే నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే చాలు... పనులు ప్రారంభిస్తారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు అవసరమైన నిధులను విడుదల చేసింది. ఇప్పటికే పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ సూచనల మేరకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల కిందటే మార్గదర్శకాలు జారీ చేసింది. ఆ మేరకు అధికారులు భూసేకరణ ప్రక్రియ కూడా ప్రారంభఇంచారు. మామూనూరులో ప్రస్తుతం ఎయిర్ స్ట్రిప్ ఉంది. తొలి దశలో చిన్న విమానాల రాకపోకలకు వీలుగా 253 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించింది. అదు కోసం రూ. 205 కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించారు. తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ లోని అంతర్జాతీయ విమానాశ్రయం ఒక్కటే ఉంది. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా మరో 6 చోట్ల ప్రాంతీయ విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు కొన్నేళ్లుగా కసరత్తు చేస్తోంది. ఆ ఆరు ప్రాంతాలను ఏఏఐ అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై సుముఖత వ్యక్తం చేస్తూ.. ఇటీవల ప్రాథమిక నివేదిక ఇచ్చింది. ఈ మేరకు తొలి దశలో వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని పట్టుదలతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం... ఏఏఐ అధికారులతో కొద్ది నెలలుగా సంప్రదింపులు జరుపుతోంది. తాము సూచించిన అదనపు భూమిని కేటాయిస్తే నిర్మాణ వ్యవహారాలను మొదలు పెడతామని ఇప్పటికే లేఖలు రాశారు. ఇప్పుడు భూసేకరణ చివరి దశకు రావడంతో కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ జిల్లా మామునూరులో హైదరాబాద్ చివరి నిజాం 706 ఎకరాల విస్తీర్ణంలో ఎయిర్ స్ట్రిప్ నిర్మించారు. 1930లో భారత్ - చైనా యుద్ధ సమయంలో ప్రభుత్వ విమానాల హ్యాంగర్ గా దీన్ని వినియోగించారు. అప్పట్లో అతిపెద్ద రన్ వేగా గా కూడా ఈ విమానాశ్రయం గుర్తింపు పొందింది. ప్రస్తుతం దీనికి అదనంగా మరో 253 ఎకరాలు సేకరిసతున్నారు. విమానాశ్రయం నిర్మాణానికి 400 రూపాయల కోట్ల నుంచి 450 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భూమి మినహా మొత్తం కేంద్రమే భరిస్తుంది.శ్రీకాకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానయాన శాఖా మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరవతా తెలుగు రాష్ట్రాల్లో ఎయిర్ పోర్టుల పనులు జోరందుకుంటున్నాయి. ఈ క్రమంలో .. తెలంగాణలో వయబులిటి ఉన్న ఎయిర్ పోర్టులను వీలైనంత త్వరగా అందుబాటులోకి తేవాలని నిర్ణయించుకున్నారు. వరంగల్ ఎయిర్ పోర్టుకు మంచి డిమాండ్ ఉంటుందన్న అంచనాకు రావడంతో నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి మాత్రమే విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. పొరుగు రాష్ట్రాల్లో మూడు, నాలుగు చోట్ల విమానాశ్రయాలు అందుబాటులో ఉండగా.. తెలంగాణలో మాత్రం ఒక్కటే విమానాశ్రయం ఉంది. దీంతో తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. వరంగల్, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించాలని ప్రతిపాదించి కేంద్రానికి పంపింది. ఇందులో వరంగల్ మామూనూరు ఎయిర్‌పోర్టుపై కీలక అప్డేట్ వచ్చింది.బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (ఏఏఐ) నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత ఫైల్‌పై కేంద్ర విమానాయనశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శు క్రవారం సంతకం చేశారు.

## జడ్పీఎస్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మందమర్రి,మార్చి02(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 1997-98 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని పాఠశాలలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట చేరి చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు.బాల్య మిత్రులందరూ పరస్పరం ఆలింగణం చేసుకుని ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో గడిపిన చిన్ననాటి మధురానుభూతులను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా విద్యాబుద్దులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాద్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ. సుదీర్ఘ కాలం అనంతరం బాల్య మిత్రులు కలిసి చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచిపోలేనిదని అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాద్యాయులు నాగేశ్వర్ గౌడ్,స్వామి, కమల కుమారి,గురు ప్రసాద్, జ్యోతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా మెడికల్ క్యాంప్ ఉచిత వైద్య శిబిరం..

బిగ్ టీ,వీకెఏకె హాస్పటల్ సేవలు అభినందనీయం..





**శివంపెట్,మార్చి02 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా శివంపేట్ మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఆదివారం బిగ్ టీవీ,కెఏకె హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు ఉచితంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సువాసినిరెడ్డి,బీసీ నాయకులు బండారి గంగాధర్ హాజరై క్యాప్ ను ప్రారంభించారు.మెగా వైద్య శిబిరం ద్వారా డాక్టర్స్ గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్యం నిర్వహించడం జరిగింది. గ్రామంలో మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి రూ.25 వేల ఇంజక్షన్స్ 30 మందికి ఉచితంగా ఇవ్వడం జరిగింది.అలాగే బిపి,షుగర్,జ్వరం ఇతర సంబంధిత వ్యాధులకు పరీక్షలు చేసి మందులు, ఇంజక్షన్స్ ఇవ్వడం జరిగింది.అలాగే గ్రామానికి ఏ సమస్యలు వచ్చినా మా వంతు సహాయ సహకారంగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామంలో చికిత్స పొందని వారికి,మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి కూడా మరొక్కసారి క్యాంపు నిర్వహించి వారికి కూడా చికిత్స అందిస్తామని తెలిపారు.డాక్టర్లు,సిబ్బంది,గ్రామానికి మీ సేవలు అందించినందుకు గ్రామం తరపున బిజిఆర్ యువసేన తరఫున బండారి గంగాధర్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వారికి పూర్తి సహాయ సహకారాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజిఆర్ యువసేన సభ్యులు,గ్రామ పెద్దలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో? అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండికూ?డా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయై కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు.కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటిదూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే మల్లన్న రాజకీయ భవిష్యత్ కు మార్గం చూపింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రోత్సాహం. మరి ఇప్పుడు ఎందుకిలా రెడ్డి సమాజికవర్గంపై కత్తులు నూరుతున్నాడనేది అంతుచిక్కడంలేదు.

## జిల్లాల వారీగా నివేదికలు

# నామినేటెడ్ కసరత్తు


**అదిలాబాద్ :** నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. మార్చి 10వ తేదీలోపు నియామకాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఈ ప్రకటన చేశారు. దీంతో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మళ్లీ పట్టాలెక్కనుంది.టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి?. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని స్పష్టం చేశారు. ఇది నిరంతర ప్రక్రియ.. ఒకరోజుతో ముగిసేది కాదన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారుపార్టీ జెండా మోసినవారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది. పార్టీ కోసం కష్టపడినవారికే నామినేటెడ్ పదవులు ఇచ్చాం. సుదీర్ఘకాలంగా పని చేసినవారికి కొంతమందికి అవకాశాలు రాలేదు. వారినికాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉంది. రాబోయే రోజుల్లో వారికి తప్పకుండా ప్రాధాన్యత కల్పిస్తాం. వివిధ జిల్లాల్లో ఖాళీగా ఉన్న కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాల్సి ఉంది. మార్చి 10 లోగా అన్ని జిల్లాల్లో నియామకాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ మంత్రులకు ఆదేశాలు ఇస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు.పదవులు వచ్చిన వారూ పార్టీ కోసం కష్టపడాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పనితీరు సరిగా లేని వారికి రిన్యూవల్ ఉండదని క్లారిటీ ఇచ్చారు. "ప్రభుత్వం చేసే మంచిని మైక్ లో చెప్పండి? చెడును చెవిలో చెప్పాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.మన సక్సెస్ స్టోరీని మనమే చెప్పుకోవాలి. మన ప్రభుత్వం కులగణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది. పెద్ద పెద్ద విమర్శకులు కూడా మన



ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు.. మన సక్సెస్ స్టోరీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని రేవంత్ రెడ్డి నేతలకు దిశానిర్దేశం చేశారు.రూ.4200 కోట్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేసింది. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నాం. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచడంతోపాటు భూమిలేని పేదల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్నాం.ఇది మన చిత్తశుద్ధికి నిదర్శనం ప్రభుత్వం చేసిన పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు మనమంతా కసితో పనిచేయాలని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "మోదీని గద్దె దించే వరకు మనం కష్టపడాలి. రాహుల్ గాంధీ పట్టుదలతోనే కులగణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేయగలిగాం. రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే ఇన్ని చేయగలిగితే? దేశంలో కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకొస్తే ఇంకెన్ని చేయొచ్చు. దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ గ్రామగ్రామాన తిరుగుతున్నారు. అలాంటి రాహుల్ గాంధీని ప్రధానిని చేసేవరకు విశ్రమించొద్దు రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ఎజెండాగా పనిచేయాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సౌత్ హైదరాబాద్ పరుగులు

**హైదరాబాద్ :** రైజింగ్ తెలంగాణ పేరుతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. మరో భారీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత రింగ్ రోడ్డు నుంచి త్వరలోనే నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసం దానంగా దాదాపు.. 41.5 కిమీ మేర నిర్మించను న్నారు. దీనికి దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా పేరును పెట్టాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ. 4.030 కోట్ల మేర ఖర్చు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అంచనాలు రూపొందించగా.. హైదరాబాద్ నగరాన్ని దక్షిణం వైపు విస్తరించాలన్న రేవంత్ ఆలోచనలకు ఈ ప్రాజెక్టు కీలకంగా పని చేస్తుందని అంటున్నారు.హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా రూపొందించాలనే ప్రణాళికల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఫూచర్ సిటీ నిర్మాణంతో పాటుగా మహానగరాన్ని అన్ని వైపులా విస్తరించాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక. అందుకు తగ్గట్టుగానే.. ఓవైపే నెలకొన్న పరిశ్రమలు, ఐటీ సెక్టార్ వంటి రంగాలను నగరం చుట్టూరా విస్తరించేందుకు.. ఫ్యూఛర్ సిటీని శంషాబాద్ వైపు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆలోచనలకు కొనసాగింపుగా.. మరో భారీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఇందులో భాగంగా.. ప్రస్తుతం నగరం చుట్టూ ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు రావిర్యాల ఇంటర్ ఛేంజ్ నుంచి ఆమన్ గల్ దగ్గర ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 41.05 కి.మీ మేర నిర్మించనున్నారు. ఓఆర్ఆర్ ? ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానంగా ఈ నూతన హైవే ఉండాలన్నది సర్కార్ ఆలోచనగా కనిపిస్తోందిప్రస్తుత మహానగరానికి ఓఆర్ఆర్ బాటలు వేస్తే.. భవిష్యత్ విశ్వనగర ఆవిష్కరణలో ఆర్ఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందన్నది తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే.. నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ, ఆదిభట్ల వంటి కీలక ప్రాంతాల నుంచి ఆమన్ గల్, దాని




సమీప ప్రాంతాలకు రవాణాను సులభతరం చేయొచ్చని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు అయిన ఫ్యూచర్ సీటీకి సకల సౌకర్యాలు, అన్ని వైపుల నుంచి ప్రయాణ మార్గాల్ని అనుసంధానించేందుకు.. ఈ రహదారి నిర్మించాలని ఆలోచిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల్ని రేవంత్ సర్కార్.. హైదరాబాదా మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ , హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ లకు అప్పగించారు.రేవంత్ సర్కార్ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని తలపెడుతున్న ఈ ప్రాజెక్టు కోసం ఫిబ్రవరి 28 నుంచి ఊఓఆం బిడ్లు ఆహ్వానించనున్నట్లు తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు నిర్మించేందుకు అర్హులైన బిడ్డర్లు, ఏజెన్సీలు కొటేషన్లు సమర్పించాలని కోరారు. కాగా.. ఈ రతన్ టాటా రేడియల్ రహదారిని రెండు ఫేజ్ లలో నిర్మించనున్నారు. ఇందులో మొదటి భాగాన్ని ఓఆర్ఆర్ దగ్గరి రావిర్యాల నుంచి మీర్ ఖాన్ పేట్ వరకు 19.2 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.1,665 కోట్ల అంచనా వ్యయాన్ని ఖర్చు చేయనున్నారు.రెండో దశలో మీర్ ఖాన్ పేట నుంచి ఆమన్ గల్ దగ్గరి ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ రోడ్డు వరకు 22.30 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 2,365 కోట్లను వెచ్చించనున్నట్లు సమాచారం. రేవంత్ సర్కార్ తలపెట్టిన ఈ ప్రతిపాదత రహదారిని 6 లేన్లతో నిర్మించనుండగా.. ఇది ఇబ్రహీం పట్నం, మహేశ్వరం,కందుకూరర్, యాచారం, కడ్తాల్, అమన్ గల్ మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని 14 గ్రామాల నుంచి వెళ్లనుంది.

# ఎయిర్ పోర్టు పనులు పరుగులు

**వరంగల్ :** వరంగల్ వాసుల ఎయిర్ పోర్టు కల ఫలించబోతోంది. కేంద్రం అధికారికంగా మామునూరు ఎయిర్ పోర్టును పునరుద్ధరించడానికి ఆదేశాలు జారీ చేసింది. రన్ వే నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే చాలు... పనులు ప్రారంభిస్తారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు అవసరమైన నిధులను విడుదల చేసింది. ఇప్పటికే పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ సూచనల మేరకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల కిందటే మార్గదర్శకాలు జారీ చేసింది. ఆ మేరకు అధికారులు భూసేకరణ ప్రక్రియ కూడా ప్రారంభఇంచారు. మామూనూరులో ప్రస్తుతం ఎయిర్ స్ట్రిప్ ఉంది. తొలి దశలో చిన్న విమానాల రాకపోకలకు వీలుగా 253 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించింది. అదు కోసం రూ. 205 కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించారు. తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ లోని అంతర్జాతీయ విమానాశ్రయం ఒక్కటే ఉంది. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా మరో 6 చోట్ల ప్రాంతీయ విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు కొన్నేళ్లుగా కసరత్తు చేస్తోంది. ఆ ఆరు ప్రాంతాలను ఏఏఐ అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై సుముఖత వ్యక్తం చేస్తూ.. ఇటీవల ప్రాథమిక నివేదిక ఇచ్చింది. ఈ మేరకు తొలి దశలో వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని పట్టుదలతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం... ఏఏఐ అధికారులతో కొద్ది నెలలుగా సంప్రదింపులు జరుపుతోంది. తాము సూచించిన అదనపు భూమిని కేటాయిస్తే నిర్మాణ వ్యవహారాలను మొదలు పెడతామని ఇప్పటికే లేఖలు రాశారు. ఇప్పుడు భూసేకరణ చివరి దశకు రావడంతో కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ జిల్లా మామునూరులో హైదరాబాద్ చివరి నిజాం 706 ఎకరాల విస్తీర్ణంలో ఎయిర్ స్ట్రిప్ నిర్మించారు. 1930లో భారత్ - చైనా యుద్ధ సమయంలో ప్రభుత్వ విమానాల హ్యాంగర్ గా దీన్ని వినియోగించారు. అప్పట్లో అతిపెద్ద రన్ వేగా గా కూడా ఈ విమానాశ్రయం గుర్తింపు పొందింది. ప్రస్తుతం దీనికి అదనంగా మరో 253 ఎకరాలు సేకరిసతున్నారు. విమానాశ్రయం నిర్మాణానికి 400 రూపాయల కోట్ల నుంచి 450 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భూమి మినహా మొత్తం కేంద్రమే భరిస్తుంది.శ్రీకాకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు కేంద్ర విమనయాన శాఖా మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరవతా తెలుగు రాష్ట్రాల్లో ఎయిర్ పోర్టుల పనులు జోరందుకుంటున్నాయి. ఈ క్రమంలో .. తెలంగాణలో వయబులిటి ఉన్న ఎయిర్ పోర్టులను వీలైనంత త్వరగా అందుబాటులోకి తేవాలని నిర్ణయించుకున్నారు. వరంగల్ ఎయిర్ పోర్టుకు మంచి డిమాండ్ ఉంటుందన్న అంచనాకు రావడంతో నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి మాత్రమే విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. పొరుగు రాష్ట్రాల్లో మూడు, నాలుగు చోట్ల విమానాశ్రయాలు అందుబాటులో ఉండగా.. తెలంగాణలో మాత్రం ఒక్కటే విమానాశ్రయం ఉంది. దీంతో తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. వరంగల్, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించాలని ప్రతిపాదించి కేంద్రానికి పంపింది. ఇందులో వరంగల్ మామూనూరు ఎయిర్‌పోర్టుపై కీలక అప్డేట్ వచ్చింది.బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (ఏఏఐ) నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత ఫైల్‌పై కేంద్ర విమానాయనశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శుక్రవారం సంతకం చేశారు.

## మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు...

**హైదరాబాద్ :** మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలు మట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్దితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యాయి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్దితులు వచ్చాయి.కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది.మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి. మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు.కానీ ఇప్పుడు పరిస్థితుల్లో ఊహించని మార్పులొచ్చాయి. కోవిడ్ తరువాత ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు ఇప్పుడు హైదరాబాద్ వంటి హైటెక్ నగరాలలో సైతం దొరుకుతున్నాయి. మట్టితో తయారు చేసిన కుక్కర్లు, కడాయిలు, ప్యాన్‌లు, జగ్గులు, గ్లాసులు, కప్‌లు.. ఇలా ఒకటేమిటి వంటింటి సామాన్లన్నీ ఇప్పుడు ఈజీగా దొరుకుతున్నాయి. ఆన్‌లైన్‌లోనూ ఈ పాత్రల అమ్మకాలు జోరుగా సాగుతుండం కూడా మరో హైలెట్ గా చెప్పవచ్చు.సిటీలో సహజ పద్ధతులంటే ఖర్చుతో కూడిన వ్యవహారమనే ఆలోచన ముందుగా కలుగుతుంది. కానీ మట్టి పాత్రల విషయంలో అలా కాదు. అదుబాటు ధరలలోనే మట్టి పాత్రలు దొరికేస్తున్నాయి. ఈ పాత్రలతో కాలుష్యం ఉత్పన్నం కాదు. మెటల్‌తో పోలిస్తే వీటిలో ఆహారం మెల్లిగా, సమంగా ఉడుకుతుంది. మట్టికి సహజంగా హీలింగ్ ఎనర్జీ ఉంటుంది. మన మూడ్‌ని దానంతట అదే మార్చే గుణం మట్టికి ఉందని మరోవైపు పరిశోధనల్లో తేలింది. మనం డిప్రెస్డ్‌గా ఉన్నప్పుడు మట్టికి దగ్గరగా చేసే ఏ పనైనా మూడ్‌ని ఇట్టే మార్చేయటం గమనించొచ్చు. అంతెందుకు ఇప్పుడు ప్రకృతి వైద్య విధానాల్లోనూ మట్టి వినియోగం ప్రాధాన్యత తెలిసిందే. మట్టి పాత్రల్లో వంటే కాదు.. అందులో ఆహారం తినడం, కాఫీ తాగడం కూడా రుచిగా, కొత్తగా ఉంటుంది అంటున్నారు ఈ పాత్రలు అలవాటైన వాళు .ఇప్పుడు మార్కెట్లో నల్ల, టెర్రకోట మట్టి పాత్రలు లభిస్తున్నాయి. వీటిలో క్షార గుణం ఉండటం వల్ల ఆహారానికి కొత్త, ఇంపైన రుచి వస్తుంది. బొమ్మిడాయిల కూర రాత్రి మట్టి పాత్రలో వండి మరుసటి రోజూ తింటే ఆ రుచి అద్భుతంగా ఉంటుందని నాన్ ప్రియులు చెబుతున్నారు. మట్టి పాత్రల్లో పులుసు, పప్పు, మాంసాహారం ఇలా ఏది వండినా రుచి, వాసన రెట్టింపవుతుంది. పైగా నూనె ఎక్కువ వేయాల్సిన అవసరం లేదు. వీటి వాడకంలో కొంత జాగ్రత్త అవసరం. అలాగే ఈ పాత్రలను శుభ్రం చేయడానికి డిటర్జెంట్‌లు వాడకూడదు. నిమ్మకాయ, చింతపండు, వేడి నీళ్లు, కొబ్బరి పీచులతో క్లీన్ చేయాలి. పాత్రలు వేడిగా ఉన్నప్పుడు శుభ్రం చేసినా, ఆదరాబాదరాగా వాడిన పగిలి పోయే ప్రమాదం ఉంది. ఇలా జాగ్రత్తగా వాడితే మట్టిన మంచిన ఆరోగ్యం లేదు.అందుకే నెమ్మదిగా మట్టి పాత్రలకు అలవాటు పడుతున్నారు ప్రజలు. అవగాహనా పెరగడంతో రోజురోజుకూ వీటి వాడకం పెరుగుతోంది.

## రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో? అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండికూ?డా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయ్యి కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు.కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటిదూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే మల్లన్న రాజకీయ భవిష్యత్ కు మార్గం చూపింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రోత్సాహం. మరి ఇప్పుడు ఎందుకిలా రెడ్డి సమాజికవర్గంపై కత్తులు నూరుతున్నాడనేది అంతుచిక్కడంలేదు.ఒకవేళ రేవంత్ వ్యూహంలో మల్లన్న దూకుడు భాగమైతే అది రెడ్డి వర్గాన్నె ఎందుకు టార్గెట్ చేస్తారు. అలా చేయడం ద్వారా బిసిలు కాంగ్రెస్ కు మరింత దగ్గరవుతారని ఇలా సొంత ఇంట్లో కులం మంట పెట్టి చలికాచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా రెడ్డి పాలన ,పెత్తనం ఇక చాలు, బిసిల ఓట్లు ఎలాగో ఎక్కువ , మనం అధికారం రావడానికి? ఏం తక్కువ అనుకుని ముందుకు దూసుకుపోతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇలా సొంత పార్టీలో మల్లన్న రేపిన కులం కుంపటి ఎంతరకూ కాంగ్రెస్ కు మేలు చేస్తుందో చూడాలి. ఇదిలా ఉంటే తాజాగా మరో బిసి సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సైతం, కాంగ్రెస్ పార్టీలో కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు తన రాజకీయ భవిష్యత్ కు దెబ్బకొట్టారని తీవ్ర ఆరోపణలు చేసారు.ఏకంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి అంటూ పేర్లు ప్రస్తావించి మరీ రెడ్డి సామాజిక వర్గంపై సంచలన వ్యాఖ్యలు చేసారు.యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వరా అంటూ నిలదీశారు.రాహుల్ గాంధీ గట్టిగా చెబితేనే కులగణనకు ఈ రెడ్డి నేతలు ఒప్పుకున్నారని, లేదా కులగణన కూడా జరిగేదికాదంటూ మరో అడుగు ముందుకేసి సొంత పార్టీలో రెడ్డినేతలను రచ్చకీడ్చారు. సాధారణంగా వివాదాలకు ఆమడదూరంలో ఉండే అంజన్ కుమార్ యాదవ్ , ఒక్కసారిగా రెడ్డినేతలపై కత్తులు దూయడం వెనుక కారణాలేంటి..? ఈ ఇద్దరు నేతల మాటల తూటలచాటున దాదిన రాజకీయ వ్యూహంపై సర్వత్రా చర్చనడుస్తోంది. అంజన్ కుమార్ యాదవ్ దాదాపు రాజకీయాలకు దూరమైపోయారు అనుకున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అవునన్నా, కాదన్నా రేవంత్ నాయకత్వంలో తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ ఎంపీగా ప్రాధాన్యత దక్కింది. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కూడా రేవంత్ కు అత్యతంత సన్నిహితుల్లో ఒకరు, తాను నమ్మిన కోర్ టీమ్ లో ఒకడు . మల్లన్న సైతం రేవంత్ తో సన్నిహితింగానే మెలుగుతున్నారు. బిఆర్ ఎస్ పై ప్రజావ్యతిరేకత కలగడంలో కీలకంగా వ్యవహరించారు. రేవంత్ సపోర్టుతో ఎమ్మెల్సీ అయ్యారు. ఇలా రెడ్డివర్గంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలూ రేవంత్ కు సన్నిహితులే. మరెందుకు ఇలా ఆ సామాజివర్గాన్నే రెచ్చగొడుతున్నారనేది వెనుక పెద్ద వ్యూహమే ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.బిసి కాంగ్రెస్,వర్సెస్ రెడ్డి కాంగ్రెస్ గా వేరుచేయడంతో మొదలై బిసిలకు ప్రాధ్యాన్యత ఇచ్చేలా చేస్తూ, తమ కాంగ్రెస్ సాధించిన ఘనతగా తిరిగి కాంగ్రెస్ కు బిసిలను ఫిక్స్డ్ ఓగ్ బ్యాంక్ గా మార్చాలనేది రేవంత్ వ్యూహం లో భా?గమంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇలా బిఆర్ ఎస్ కు బిసిలు మరలకుండా కాంగ్రెస్ తో ఉండేలా , రేవంత్ అండతోనే ఇలా బీసి నేతలు రెడ్లపై రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# సినీ ప్రియులకు కిరణ్ అబ్బవరం గిఫ్ట్

సినీ ప్రియులకు బంపర్ ఆఫర్ ఇచ్చారు నటుడు కిరణ్ అబ్బవరం  ఆయన నటించిన కొత్త చిత్రం 'దిల్‌రూబా' కథేంటో చెబితే సినిమాలో తాను వాడిన బైక్‌ను బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. అది అంటే తనకెంతో ఇష్టమని చెప్పారు. ఈ మేరకు ఆ బైక్‌ను చూపిస్తూ నేడు ప్రత్యేక వీడియో షేర్ చేశారు.  "కోపం, ప్రేమల సమ్మేళనంగా తెరకెక్కిన చిత్రమే 'దిల్ రూబా'. ఈ బైక్ అంటే నాకెంతో ఇష్టం. మా ఆర్ట్ డైరెక్టర్ ఎంతో శ్రమించి సినిమా కోసం దీనిని తయారు చేశారు. మార్కెట్‌లో ఇది మీకు ఎక్కడా దొరకదు. అందుకే దీనిని మీకు బహుమతిగా ఇచ్చేయాలనుకుంటున్నా. ఈ బైక్‌ను మీ సొంతం చేసుకోవడానికి మీరు చేయాల్సిందల్లా ఒక్కటే.. ఇప్పటివరకూ విడుదలైన మా సినిమా పాటలు, వీడియోలు, ప్రమోషన్స్‌లో మేము మాట్లాడిన విషయాలను ఆధారంగా చేసుకుని కథ ఏమిటనేది మీరు ఆలోచించి చెప్పాలి. క్రియేటివ్‌గా చెప్పిన వాళ్లకు ఈ బైక్ బహుమతిగా ఇస్తా. ఈ బైక్ గెలుచుకున్న వ్యక్తితో ఫస్ట్ డే ఫస్ట్‌షోకు వెళ్తా" అని కిరణ్ చెప్పారు.  విశ్వకరుణ్ దర్శకత్వం వహించిన చిత్రమిది. రుక్సర్ థిల్లాన్ కథానాయిక. మార్చి 14న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.





# అట్లీతో సినిమా.. అదే సమస్య

అల్లు అర్జున్ తమిళ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతోందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది.  త్వరలో అఫీషియల్‌గా ఈ విషయం బయటకు రానుందని కూడా టక్ నడుస్తోంది. వీరిద్దరి కలయిక అంచనాలు భారీగా ఉంటాయి. ప్రస్తుతం అట్లీ వరుస హిట్‌లతో మంచి ఫామ్‌లో ఉన్నాడు. అయితే.. అట్లీతో ఓ సమస్య వుంది. ఈ మధ్యన ఆయన రెమ్యునరేషన్ రూ.100 కోట్లకు పెంచేశారు. ఇది చూసి బడా నిర్మాతలే వెనక్కు తగ్గుతున్నారు. 'జవాన్'  సినిమా తరవాత అట్లీ రేంజ్ మారింది. పుష్ప సినిమాతో అల్లు అర్జున్ రేంజ్ కూడా జాతీయ స్థాయిని దాటుకుపోయింది. ఆయన కూడా రూ. 150 కోట్లు రెమ్యునరేషన్‌లో ఉన్నాడని టాక్ నడుస్తోంది. ఈ సినిమా గీతా ఆర్ట్స్‌లో చేసినా పారితోషికం అయితే ఇవ్వాల్సిందే.  అంటే దర్శకుడుకీ, హీరోకీ రూ.250 కోట్లు అయిపోతుంది. బన్నీ మార్కెట్ ఉంద కాబట్టి, ఆమాత్రం ఇవ్వడానికి నిర్మాతలు కూడా సిద్ధంగానే ఉంటారు. అయితే అట్లీ రూ.100 కోట్లు ఇచ్చే స్థాయి ఉందా? అన్నది ప్రశ్న.  అట్లీకి అంత ఇవ్వలేకే.. తమిళ నిర్మాతలు సైడ్ అయిపోతున్నారు. ఇప్పుడు బన్నీ అట్లీ ప్రాజెక్ట్ ఎవరు తీసుకున్నా.. పారితోషికం దగ్గరే ఇష్యూ వస్తుంది. బన్నీకి ఇవ్వడానికి ఏ నిర్మాత వెనకడుగు వేయడు. అట్లీకి రూ.100 కోట్లు ఇవ్వడమే సమస్య. తమిళ నిర్మాతలే అట్లీని నమ్మకపోతే తెలుగులో ఎవరు నమ్ముతారు? అట్లీకి ఉన్న క్రేజ్‌ను బట్టి డిమాండ్ ఉండటం సహజం. కానీ మరీ రూ.100 కోట్లు అనే సరికి నిర్మాతలు వెనకడుగు వేస్తున్నారు. మరి ఈ సమస్యకు పరిష్కారం ఎలా ఉంటుందో చూడాలి.






# నితిన్ 'రాబిన్‌హుడ్'కి పోటిగా వస్తున్న 'మ్యాడ్ స్క్వేర్'

టాలీవుడ్ హీరో నితిన్ వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్  భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఈ సినిమా విషయానికి వస్తే.. నితిన్ ఇందులో రాబిన్ హుడ్ అనే దొంగ పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఇదే రోజు మరో క్రేజీ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌజ్ సితార ఎంటర్‌టైనమెంట్స్ నుంచి వస్తున్న తాజా ఎంటర్‌టైనర్ మ్యాడ్ స్క్వేర్ "మ్యాడ్" చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. ఈ చిత్రంలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా.. మార్చి 28, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు చిత్రాలు ఒకే సమయంలో రావడంతో బాక్సాఫీస్ వద్ద పోటీ ఉండే అవకాశం కనిపిస్తోంది. అయితే "రాబిన్‌హుడ్" ఒక యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతుండగా.. "మ్యాడ్ స్క్వేర్" యూత్‌ని ఆకట్టుకునే కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతుండడంతో ప్రేక్షకుల ఏ జానర్ నచ్చితే ఆ జానర్‌లో సినిమాకి వెళ్లే అవకాశం కనిపిస్తుంది.

## ఓటీటీలోకి వచ్చేసిన సంక్రాంతికి వస్తున్నాం

విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం  ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. మీనాక్షి చౌదరి  ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఒకేసారి అటు టీవీతో పాటు ఓటీటీలో విడుదల చేసింది. జీటీవీలో నిన్న ప్రీమియర్ అయిన ఈ చిత్రం.. ప్రస్తుతం ఓటీటీ వేదిక జీ5లో తెలుగుతో పాటు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది.



Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,